జైత్ర
మల్టీ స్పెషాలిటీ
హాస్పిటల్

PRGI NO TGTEL/26/A2948
జ్యోతి
# శ్వేత
JYYOTHI SHWETHA
దినపత్రిక
హైదరాబాద్ ॥సంపుటి:1 ॥ సంచిక: 27 ॥శుక్రవారం ॥ 26-6-2026 ॥ పేజీలు: 8 ॥ వెల 3/-



తెలుగు, తమిళ
సినిమాల్లో దూసుకెళ్తున్న
యువ నటి
అనైరా గుప్తా



బ్రిక్స్ ఇంధన మంత్రుల సమావేశానికి
## భారత్ ఆతిథ్యం

**గురుగ్రామ్‌లో 11వ బ్రిక్స్ ఇంధన మంత్రుల సమావేశం**

**ఇంధన భద్రత, సహకారంపై సభ్య దేశాల ఏకాభిప్రాయం**

**సంయుక్త ప్రకటన విడుదలతో సమావేశం ముగింపు**

**గురుగ్రామ్, జూన్ 25**

బ్రిక్స్ అధ్యక్ష దేశంగా భారత్ ఆధ్వర్యంలో 11వ బ్రిక్స్ ఇంధన మంత్రుల సమావేశం గురుగ్రామ్‌లో నిర్వహించారు. బ్రిక్స్ సభ్య దేశాల ఇంధన మంత్రులు పాల్గొన్న ఈ సమావేశంలో ఇంధన భద్రత, సుస్థిర అభివృద్ధి, పరస్పర సహకారం వంటి కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు. సమా వేశంలో సభ్య దేశాలు (మిగతా 2వ పేజీలో)



## ప్రభుత్వ ఉద్యోగులకు
# బీమా రక్షణ

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- 16 బ్యాంకులతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాలు
- ఉద్యోగుల భద్రత ప్రభుత్వ బాధ్యతేనని స్పష్టం
- రవీంద్రభారతిలో బీమా పథకానికి శ్రీకారం



**హైదరాబాద్, జూన్ 25**

ప్రభుత్వ ఉద్యోగుల్లో విశ్వాసం, భద్రత పెంపొందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం బీమా రక్షణ కల్పిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల కోసం బీమా సౌకర్యం కల్పించే కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మం త్రులు, ఉన్నతాధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగులకు బీమా రక్షణ కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వివిధ బ్యాంకులతో అవగాహన (మిగతా 2వ పేజీలో)



## హర్మ్యూజ్‌లో ఉద్రిక్తతల తగ్గుదల

**న్యూఢిల్లీ, జూన్ 25**

ప్రపంచ ఇంధన సరఫరాకు అత్యంత కీలకమైన హర్మ్యూజ్ జలసంధిలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు క్రమంగా సద్దుమణుగుతున్నాయి. అమెరికా, ఇరాన్ మధ్య జరిగిన దౌత్యపరమైన చర్చలు ఫలించడంతో ఈ సముద్ర మార్గంలో నౌకల రాకపోకలు మళ్లీ సాధారణ స్థితికి చేరుకుంటున్నాయి. ఈ పరిణామం భారతదేశానికి పెద్ద ఊరటనిచ్చే అంశంగా మారింది. (మిగతా 2వ పేజీలో)

మళ్లీ కేసీఆర్ నాయకత్వంలోనే
## ప్రభుత్వం

- అప్పులు, హామీలు, భూవ్యాపార రంగంపై ప్రశ్నల వర్షం
- ప్రజా సంక్షేమం, కార్యకర్తల సంక్షేమం రెండింటికీ ప్రాధాన్యమని వ్యాఖ్య
- రేవంత్ ప్రభుత్వంపై కేటీఆర్ విమర్శలు



బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షు డు కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కొత్త రాష్ట్రం గా తెలంగాణ ప్రతిష్ఠ దెబ్బతినకుం డా ఉండాలనే ఉద్దేశంతో గతంలో పాలనపై ఎక్కువ దృష్టి పెట్టామని, పార్టీ వ్యవహారాలపై అంతగా దృష్టి సారించలేకపోయామని పేర్కొన్నారు. అయితే రాబోయే కాలంలో పార్టీని మరింత బలోపేతం చేస్తామని చెప్పారు. 2028లో కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడతారని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. ఆ తర్వాత ప్రజల సంక్షేమంతో పాటు పార్టీ కార్య కర్తల బాగోగులను కూడా సమానంగా చూసుకునే బాధ్యత తనదేన ని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు పార్టీ శ్రేణులకు అండగా నిలుస్తామని పేర్కొన్నారు.



## ప్రజా రవాణాకు 300 కొత్త బస్సులు

**రూ.127 కోట్లతో కొత్త బస్సుల సేవలకు శ్రీకారం**

**కొత్త బస్సులో ప్రయాణించిన ముఖ్యమంత్రి విజయ్**

**చెన్నై, జూన్ 25**

తమిళనాడు ప్రభుత్వం ప్రజా రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా కీలక అడుగు వేసింది. రవాణా శాఖ ఆధ్వర్యంలో కొనుగోలు చేసిన 300 కొత్త బస్సులను ముఖ్యమం త్రి జోసఫ్ విజయ్ గురువారం తరువాయి 2 వ పేజీలో...



## ఇంధన భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి

### బొగ్గు ఉత్పత్తి పెంపుపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సమీక్ష

**న్యూఢిల్లీ, జూన్ 25**

కేంద్ర బొగ్గు శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి గురువారం న్యూఢిల్లీలో బొగ్గు శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశ ం నిర్వహించారు.

బొగ్గు ఉత్పత్తి, సరఫరా కొనసాగుతున్న కార్యక్రమాలు, భవిష్యత్ కార్యాచరణపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. దేశానికి నిరంతర ఇంధన సరఫరా అందించేందుకు బొగ్గు ఉత్పత్తి సామర్థ్యాన్ని మరింత పెంచాల్సిన అవసరం ఉందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలకు అవసరమైన బొగ్గు సకాలంలో అందేలా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. బొగ్గు గనుల్లో ఉత్పత్తి పురోగతి, (మిగతా 2వ పేజీలో)



నిరుద్యోగుల పక్షాన
## కవిత పోరాటం

- హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టులో పిటిషన్ వేయాలని డిమాండ్
- గ్రూప్-1 నియామకాలపై తీవ్ర అభ్యంతరాలు

**కరీంనగర్, జూన్ 25**

తెలంగాణ స్థానికత, ఉద్యోగ హక్కుల పరిరక్షణ కోసం పోరాటం కొనసాగిస్తామని కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. కరీంనగర్‌లో తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో నిర్వహించిన 'తెలంగాణ స్థానికత – సవాళ్లు' అంశంపై రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న ఆమె స్థానికత, ఉద్యోగాలు, గ్రూప్–1 నియామకాలు, రాష్ట్రపతి ఉత్తర్వుల (మిగతా 2వ పేజీలో)



## నేటి రాశి ఫలాలు

**మేషం :** శుభఫలితాలు కనిపిస్తున్నాయి. ప్రారంభించిన పనులు సాఫీగా పూర్తవుతాయి. మీ నిర్ణయాలు విజయానికి దారి తీస్తాయి. కుటుంబ సభ్యుల సహకారం లభిస్తుంది. గురు ధ్యానం శుభప్రదం.

**వృషభం :** అనుకూలమైన రోజు. పనుల్లో ఆశించిన పురోగతి ఉంటుంది. దైవబలం మీకు తోడ్పడుతుంది. అనుకున్న కార్యక్రమాలు సకాలంలో పూర్తవుతాయి. శ్రీలక్ష్మీదేవిని దర్శించుకోవడం శ్రేయస్కరం.

**మిథునం :** చక్కని ఫలితాలు పొందుతారు. ప్రారంభించిన పనులు విజయవంతం అవుతాయి. తోటివారి ప్రోత్సాహం లభిస్తుంది. గౌరవం, గుర్తింపు పెరుగుతాయి. సూర్య నమస్కారాలు చేయండి.

**కర్కాటకం :** పట్టుదలతో ముందుకు సాగితే మంచి ఫలితాలు పొందుతారు. ప్రణాళికాబద్ధంగా పనులను పూర్తి చేయండి. దగ్గర వారి సహకారం లభిస్తుంది. దైవనామస్మరణ మనోబలాన్ని పెంచుతుంది.

**సింహం :** ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగండి. ఆధ్యాత్మిక కార్యక్రమాలు మానసిక ప్రశాంతతను ఇస్తాయి. కుటుంబ విషయాల్లో సహనంతో వ్యవహరిస్తే మేలు జరుగుతుంది. నవగ్రహ ధ్యానం శుభప్రదం.

**కన్య :** అనుకూల ఫలితాలు కనిపిస్తుస్తున్నాయి. పనుల్లో పురోగతి ఉంటుంది. ఒక శుభవార్త ఆనందాన్ని కలిగిస్తుంది. ఖర్చుల్లో కాస్త నియంత్రణ పాటించండి. శ్రీఆంజనేయస్వామి ఆరాధన మేలు చేస్తుంది.

**తుల :** శుభప్రదమైన రోజు. ఉద్యోగ, వ్యాపారాల్లో అభివృద్ధి కనిపిస్తుంది. బాధ్యతలను సమర్థంగా నిర్వహించి ప్రశంసలు పొందుతారు. మానసిక ధైర్యం పెరుగుతుంది. శ్రీసుబ్రహ్మణ్య స్వామిని ఆరాధించండి.

**వృశ్చికం :** సహనంతో వ్యవహరిస్తే మంచి ఫలితాలు పొందుతారు. బంధువులతో సౌమ్యంగా మాట్లాడండి. పనుల్లో వచ్చిన సవాళ్లను విజయవంతంగా అధిగమిస్తారు. ఖర్చులను నియంత్రించండి. నవగ్రహ శ్లోకాలు చదవండి.

**ధనుస్సు :** విజయం మీకు అనుకూలంగా ఉంది. ప్రారంభించిన పనులు ఆశించిన విధంగా పూర్తవుతాయి. ధైర్యం, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగండి. విష్ణు సహస్రనామం పారాయణం శుభప్రదం.

**మకరం :** శుభఫలితాలు లభిస్తాయి.పనులు అనుకున్న సమయానికి పూర్తవుతాయి. ఆర్థికంగా లాభం ఉంటుంది. ఆనందకరమైన వాతావరణం నెలకొంటుంది. ఖర్చుల్లో జాగ్రత్త పాటించండి. శ్రీసుబ్రహ్మణ్యేశ్వరస్వామిని దర్శించండి.

**కుంభం :** అభివృద్ధికి అనుకూలమైన రోజు. ఉద్యోగ, వ్యాపారాల్లో మంచి పురోగతి ఉంటుంది. శుభవార్తలు మీ ఉత్సాహాన్ని పెంచుతాయి.పెద్దల సలహా మీ విజయానికి దోహదపడుతుంది. శ్రీలక్ష్మీ అష్టోత్తరం చదవండి.

**మీనం :** పట్టుదలతో పని చేస్తే విజయాలు మీవే. తొందరపాటు నిర్ణయాలకు దూరంగా ఉండి ఆలోచించి అడుగులు వేయండి. కుటుంబ సభ్యుల సలహా మేలు చేస్తుంది. నవగ్రహ ధ్యానం శుభఫలితాలను అందిస్తుంది.0



# ప్రభుత్వ ఉద్యోగులకు బీమా రక్షణ

(మొదటి పేజీ తరువాయి)

ఒప్పందాలు కుదుర్చుకుంది. రాష్ట్ర ప్రభుత్వంతో లావాదేవీలు నిర్వహిస్తున్న 16 బ్యాంకులు ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యాయి. ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు అడగకపోయినా వారికి భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. సింగరేణి కార్మికులకు కోటి రూపాయల బీమా కల్పించిన తరహాలోనే ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమంపై కూడా ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. గతంలో నెల మొదటి తేదీన జీతాలు చెల్లించలేని పరిస్థితులు ఉండేవని, ప్రస్తుతం ప్రతి నెలా తొలి తేదీన జీతాలు అందిస్తున్నామని సీఎం చెప్పారు. ఉద్యోగుల పదవీ విరమణ ప్రయోజనాల చెల్లింపుల కోసం కూడా ప్రభుత్వం భారీ మొత్తంలో నిధులు విడుదల చేస్తోందని వెల్లడించారు. పీఆర్సీ అమలు విషయంలో కూడా ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుంటుందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్ర ఆదాయాన్ని పెంచడంలో ఉద్యోగులు భాగస్వాములు కావాలని, రోజుకు అదనంగా ఒక గంట పనిచేసి తెలంగాణ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. రేషన్ కార్డులు, ఉచిత విద్యుత్, తక్కువ ధర గ్యాస్ సిలిండర్లు, విద్యా, మహిళా సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వ ఉద్యోగుల పాత్ర కీలకమని సీఎం ప్రశంసించారు. ప్రభుత్వ ప్రతిష్ఠను పెంచడంలో ఉద్యోగులే బ్రాండ్ అంబాసిడర్లని పేర్కొన్నారు. కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, డీజీపీ సీవీ ఆనంద్, బ్యాంకుల ప్రతినిధులు, ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# నిరుద్యోగుల పక్షాన కవిత పోరాటం

(మొదటి పేజీ తరువాయి)

అమలు వంటి అంశాలపై విస్తృతంగా మాట్లాడారు. స్థానికత అంశంపై శతాబ్దాలుగా తెలంగాణ ప్రజలు అన్యాయం ఎదుర్కొంటున్నారని కవిత పేర్కొన్నారు. చారిత్రకంగా స్థానికుల హక్కుల కోసం అనేక ఉద్యమాలు జరిగాయని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా స్థానిక యువతకు పూర్తి స్థాయిలో న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానికతకు సంబంధించిన హైకోర్టు తీర్పుపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సుప్రీంకోర్టులో పునర్విమర్శ పిటిషన్ దాఖలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే నిరుద్యోగులు, ఉద్యమకారులతో కలిసి తామే న్యాయపోరాటం చేస్తామని హెచ్చరించారు. రాష్ట్రపతి ఉత్తర్వుల అసలు స్ఫూర్తిని న్యాయవ్యవస్థ పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. గ్రూప్-1 నియామకాల విషయంలో తెలంగాణ అభ్యర్థులకు అన్యాయం జరిగిందని కవిత ఆరోపించారు. స్థానికులకు రావాల్సిన అవకాశాలను ఇతర రాష్ట్రాల అభ్యర్థులకు కల్పించారని విమర్శించారు. నియామక ప్రక్రియలో జరిగిన అంశాలను తమ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సమీక్షిస్తామని తెలిపారు. తెలంగాణలో ఉద్యోగాలు, వనరులు, నీటి హక్కుల విషయంలో ప్రభుత్వం సరైన వైఖరి అవలంబించడం లేదని కవిత ఆరోపించారు. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు.

యువత, నిరుద్యోగుల భవిష్యత్తును ప్రభావితం చేసే అంశాల్లో మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. నిరుద్యోగులు, ఉద్యమకారులు, తెలంగాణ ప్రజల పక్షాన తమ పోరాటం కొనసాగుతుందని కవిత స్పష్టం చేశారు. స్థానికత హక్కుల పరిరక్షణ కోసం అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రానున్న రోజుల్లో కార్యాచరణను మరింత ఉధృతం చేస్తామని వెల్లడించారు.



## ప్రజా రవాణాకు 300 కొత్త బస్సులు

(మొదటి పేజీ తరువాయి)

ప్రజలకు అంకితం చేశారు. సచివాలయంలో నిర్వహించిన కార్యక్ర మంలో జెండా ఊపి బస్సుల సేవలను ప్రారంభించారు. ప్రభుత్వ రవాణా సంస్థల కోసం రూ. 127 కోట్ల 21 లక్షల వ్యయంతో ఈ బస్సులను కొనుగోలు చేసినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పెరుగుతున్న ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్న ట్లు పేర్కొన్నారు. కొత్త బస్సుల రాకతో ప్రయాణికులకు మరింత సౌకర్యవంతమైన సేవలు అందుబాటులోకి రానున్నా యి. ప్రారంభోత్సవం అనంతరం ముఖ్యమంత్రి విజయ్ స్వయంగా నగర రవాణా సంస్థకు చెందిన 29ఏ మార్గంలోని కొత్త బస్సులో ప్రయాణించారు. సాధారణ ప్రయాణికులతో కలిసి కొంత దూరం ప్రయాణిస్తూ వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ప్రజా రవాణా సేవలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తున్నదనే సందేశాన్ని ఈ సందర్భంగా ఇచ్చారు. రాష్ట్రంలో పాత బస్సుల స్థానంలో దశలవారీగా కొత్త వాహనాలను ప్రవేశపెట్టాలని ప్రభు త్వం భావిస్తోంది. దీనివల్ల నిర్వహణ వ్యయాలు తగ్గడమే కాకుం డా ప్రయాణ భద్రత కూడా మెరుగుపడుతుందని అధికారులు చెబుతున్నారు. ముఖ్యంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య రవాణా అనుసంధానం మరింత బలపడనుంది. కొత్త బస్సుల్లో ప్రయాణికుల సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని ఆధునిక సదుపాయాలు కల్పించినట్లు రవాణా శాఖ వెల్లడించింది. రద్దీ మార్గాల్లో అదనపు బస్సులను నడపడం ద్వారా ప్రయాణికుల ఇబ్బందులు తగ్గుతాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజా రవాణా వినియోగాన్ని ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. రవాణా రంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని ఈ కార్యక్రమం మరోసారి స్పష్టం చేసింది. కొత్త బస్సుల ప్రవేశంతో ప్రజలకు వేగవంతమైన, సురక్షితమైన ప్రయాణ సౌకర్యాలు అందనున్నాయి. రాష్ట్ర రవాణా వ్యవస్థను మరింత ఆధునికంగా తీర్చిదిద్దే చర్యల్లో భాగంగానే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు అధికారులు తెలిపారు.

## మళ్లీ కేసీఆర్ నాయకత్వంలోనే ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర ప్రభుత్వం రెండున్నరేళ్లలో నాలుగు లక్షల కోట్ల రూపాయల అప్పులు చేసినా ప్రజలకు ఏమి ప్రయోజనం కలిగిందో చెప్పాలని కేటీఆర్ ప్రశ్నించారు. రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయడానికి అవసరమైన గోనె సంచులు లేకపోయినా, ఇతర కార్యక్రమాలకు మాత్రం సంచులు అందుబాటు లో ఉండటం ఏమిటని విమర్శించారు. ప్రభుత్వ ప్రాధాన్యతలపై ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలుపై కూడా కేటీఆర్ ప్రశ్నలు లేవనెత్తారు. వంద రోజుల్లో అన్ని హామీలు అమలు చేస్తామని చెప్పిన నాయకులు ఇప్పుడు వాటి గురించి ఎందుకు మాట్లాడడం లేదని నిలదీశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. రియల్ ఎస్టేట్ రంగం పరిస్థితిపై కూడా కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో భూవ్యాపార రంగాన్ని అభివృద్ధి చేస్తామని చెప్పిన ప్రభుత్వం ప్రస్తుతం ఆ రంగాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టిందని విమర్శించారు. దీనివల్ల ఉపాధి, పెట్టుబడులు, అనుబంధ రంగాలు దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, రైతుల సమస్యలు, ఎన్నికల హామీలు, భూవ్యాపార రంగం వంటి అంశాలపై ప్రభుత్వం ప్రజలకు స్పష్టత ఇవ్వాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని, రాబోయే రోజుల్లో పార్టీ కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని తెలిపారు.

## హర్మూజ్‌లో ఉద్రిక్తతల తగ్గుదల

(మొదటి పేజీ తరువాయి)

భారత నౌకాయాన శాఖ సమాచారం ప్రకారం ఇప్పటికే భారతదేశానికి చెందిన 30 నౌకలు హర్మూజ్ జలసంధిని సురక్షితంగా దాటాయి. మరో 26 నౌకలు ప్రయాణ అను మతుల కోసం వేచి ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. వీటిలో ఇంధనం, ఎరువులు, ఇతర నిత్యావసర వస్తువుల ను తీసుకువస్తున్న నౌకలు కూడా ఉన్నాయి. పర్షియన్ గల్ఫ్ ప్రాంతం నుంచి ముడిచమురు, వంటగ్యాస్, ఎరువుల ముడిసరుకులు పెద్దఎత్తున ఈ మార్గం ద్వారానే భారతదే శానికి చేరుతాయి. ఇటీవల ప్రాంతీయ ఉద్రిక్తతల కారణంగా నౌకల రాకపోకలకు అంతరాయం ఏర్పడటంతో ఇం ధన భద్రతపై ఆందోళనలు వ్యక్తమయ్యాయి. అయితే తాజా పరిణామాలతో ఆందోళనలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయి. ప్రస్తుతం ప్రయాణానికి ఎదురుచూ స్తున్న 26 భారతీయ నౌకల్లో మూడు నౌకలు ఇంధన సరుకులతో, పది నౌకలు ఎరువులతో, మిగిలినవి ఇతర నిత్యావసర వస్తువులతో సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. ఈ నౌకలు గమ్యస్థానాలకు చేరుకుంటే దేశంలో సరఫరా వ్యవస్థ మరింత బలోపేతం కానుంది. ఇప్పటికే అబుదాబి నుంచి బయలుదేరిన రెండు భారీ ద్రవీకృత సహజవాయు నౌకలు సురక్షితంగా తమిళనాడులోని ఎన్నూర్, కేరళలోని కొచ్చి కేంద్రాలకు చేరుకుని సరఫరా పూర్తిచేశాయి. దీంతో గ్యాస్ నిల్వలు, ఇంధన సరఫరాపై ఉన్న ఆందోళనలు కొంతవర కు తగ్గాయని నిపుణులు అభిప్రాయపడుతు న్నారు. అయితే పరిస్థితులు పూర్తిగా సాధారణ స్థితికి రావడానికి ఇంకా కొంత సమయం పట్టే అవకాశం ఉందని విశ్లేషకులు చెబు తున్నారు. సముద్ర బీమా వ్యయాలు పెరగడం, భద్రతా చర్యలు, సముద్ర మార్గాల పరిశీలన వంటి అంశాలు సవాళ్లగా ఉన్నాయని పేర్కొంటున్నారు. ఇదిలా ఉండగా భారత ప్రభుత్వం నౌకాదళం సహకారంతో భారతీయ నౌకల భద్రతను నిరంతరం పర్యవేక్షిస్తూ పరిస్థితిని సమీక్షిస్తోంది.

## ఇంధన భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి

(మొదటి పేజీ తరువాయి)

నిల్వలు, రవాణా వ్యవస్థపై అధికారులు వివరాలు సమర్పించారు. ఉత్పత్తి నుంచి పంపిణీ వరకు అన్ని దశల్లో సమర్థవంతమైన నిర్వహణ ఉండేలా చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. ఆధునిక సాంకేతిక పరి జ్ఞానం వినియోగంతో బొగ్గు రంగంలో ఉత్పాదకతను పెం చాలని సమావేశంలో చర్చించారు. గనుల నిర్వహణలో సామర్థ్య పెంపు, భద్రతా ప్రమాణాల అమలు, పర్యావరణ పరిరక్షణ అంశాలపై కూడా దృష్టి సారించారు. దేశంలో పెరుగుతున్న ఇంధన అవసరాలను దృష్టిలో ఉంచుకుని బొగ్గు రంగాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని కిషన్ రెడ్డి తెలిపారు. విద్యుత్ రంగానికి ఎలాంటి అంతరాయం కలగకుండా బొగ్గు సరఫరా వ్యవస్థను పటిష్ఠంగా ఉంచాలని సూచించారు. దేశ ఇంధన భద్రత సాధనలో బొగ్గు రంగం కీలక పాత్ర పోషిస్తోందని మంత్రి పేర్కొన్నారు. ఉత్పత్తి, సరఫరా, నిర్వహణలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

## బ్రిక్స్ ఇంధన మంత్రుల సమావేశానికి..

(మొదటి పేజీ తరువాయి)

తమ తమ జాతీయ పరిస్థితులు, అభివృద్ధి ప్రాధాన్యతలు, ఇంధన విధానాలను గౌరవించడం అత్యంత ముఖ్యమని పునరు ద్ఘాటించాయి. ప్రతి దేశం తన అవసరాలకు అనుగుణంగా ఇంధ న రంగ అభివృద్ధి వ్యూహాలను అమలు చేసుకునే హక్కును గుర్తి ంచాయి. ప్రపంచ ఇంధన అవసరాలు, ఇంధన మార్పిడి ప్రక్రియ, పరిశుభ్రమైన ఇంధన వనరుల వినియోగం, ఇంధన ప్రాప్యత పెంపు వంటి అంశాలపై కూడా సభ్య దేశాలు అభిప్రాయాలు పంచుకున్నాయి. పరస్పర సహకారంతో ఇంధన రంగంలో సవా ళ్లను ఎదుర్కోవాలని నిర్ణయించాయి. బ్రిక్స్ దేశాల మధ్య సాంకేతి క పరిజ్ఞానం, నైపుణ్యాల మార్పిడి, పరిశోధన, ఆవిష్కరణలకు ప్రాధాన్యం ఇవ్వాలని సమావేశంలో అభిప్రాయం వ్యక్తమైంది. అభివృద్ధి చెందుతున్న దేశాల ఇంధన అవసరాలను దృష్టిలో ఉంచుకుని సమతుల్య విధానాలు అవలంబించాలని సూచించా రు. సమావేశం ముగింపు సందర్భంగా 11వ బ్రిక్స్ ఇంధన మంత్రుల సంయుక్త ప్రకటనను ఆమోదించారు. ఇందులో సభ్య దేశాల ఉమ్మడి దృక్పథం, భవిష్యత్ కార్యాచరణ, ఇంధన రంగ సహకారంపై ఏకాభిప్రాయాన్ని ప్రతిబింబించారు. ఈ సమావేశం ద్వారా ఇంధన రంగంలో బ్రిక్స్ దేశాల మధ్య సహకారం మరి ంత బలోపేతం కానుందని అధికారులు పేర్కొన్నారు.

శ్వేత
సంపాదకీయం
గురువారం 25-6-2026

# ఇరాన్‌తో ఆయిల్ డీల్‌కు మళ్లీ అవకాశం!

ప్రపంచం బాగుండాలంటే ముందు ట్రంప్ దూకుడుకు అక్కడి పార్లమెంట్ కళ్లెం వేయాలి. ఇరాన్‌పై ఇంకా ఆంక్షలు విధించడం, బెదిరించడం వంటివి చేయకుండా చూసుకోవాలి. ఎందుకంటే ఒక్క ట్రంప్ కారణంగా ప్రపంచం యావత్తూ అతాలకుతలం అయ్యింది. సునీమా వచ్చినంత పనయ్యింది. మళ్లీ కోలుకోవడమెలా అన్న సందిగ్ధంలో ప్రపంచ దేశాలు ఉన్నాయి. అన్ని దేశాల ఆర్థిక స్థితి దిగజారింది. ముఖ్యంగా భారత్ లాంటి అనేక దేవాల్లో ఆర్థిక సంక్షోభం నెలకొంది. ఈ క్రమంలో ఇరాన్‌ను తన మానా తను బతికేలా చూడాలి. ట్రంప్ ఇక తన దేశ పురోగతికి సమయం కేటాయిస్తే చాలు. హర్మ్యూజ్ తెరుచుకోవడం, చమురు ధరలు దిగిరావడం అన్నది ఊరటనిచ్చే అంశం. ముఖ్యంగా భారత్‌కు పెద్ద ఊరట అని చెప్పాలి. అలాగే భారత్ ఎవరి వద్ద చమురు కొనాలో వద్దో అన్నది అమెరికాకు సంబంధించిన వ్యవహారం కాదు. భారత్ ఎవరితో వాణిజ్యం చేయాలో చేస్తుంది. ఎవరితో చమురు డీల్ చేసుకోవాలో చేసుకుంటుంది. అంతేగానీ వేలుపెట్టాలని ఇక ట్రంప్ చేడడం మానుకోవాలి. ట్రంప్ తీరువల్ల అమెరికా ఇప్పటికీ పీకల్లోతు ఆర్థిక సంక్షోభంలో కూరుకు పోయింది. అక్కడా చమురు ధరలు పెరిగాయి. నిరుద్యోగం పెరిగింది. అక్కడున్న వారిని వెళ్లగొట్టే ప్రయత్నంలో తీసుకుంటున్న నిర్ణయాలు ప్రణసంకటంగా మారాయి. ముఖ్యంగా భారతీయ టెక్కీలకు ఇదొక సమస్యగా మారింది. ఇకపోతే చమురు ధరలు దిగిరావడం, మళ్లీ హర్మోజ్ తెరుచుకోవడం తో ఇక స్వేచ్ఛా వాణిజ్యానికి అవకాశం వచ్చింది. దీనిపై అటు ట్రంప్ కానీ, ఇటు ఇరాన్ కానీ పేచీలు లేకుండా చూసుకోవాలి. పశ్చిమాసియాలో యుద్ధం ముగియడంతో పాటు ఇరాన్ చమురుపై అమెరికా ఆంక్షలను సడలించడం వంటి కారణాలతో క్రూడాయిల్ ధరలు దిగొస్తున్నాయి.అటు బంగారం, వెండి ధరలు కూడా తగ్గుముఖం పట్టాయి. ఈ క్రమంలో భారత్–ఇరాన్ మధ్య ఇంధన రంగంలో మళ్లీ కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి.

ఇరాన్ చమురు మంత్రి మొహ్సెన్ పక్‌నెజాద్ ఈ వారం భారత పెట్రోలియం మరియు సహజ వాయు మంత్రిత్వ శాఖ అధికారులతో సమావేశం కానున్న నేపథ్యంలో, భారత్‌కు ఇరాన్ నుంచి ముడి చమురు సరఫరాల భవిష్యత్తుపై ఆసక్తి నెలకొంది. దాదాపు ఏడేళ్ల విరామం తర్వాత ఈ ఏడాది ప్రారంభంలో పరిమిత స్థాయిలో ఇరాన్ చమురు దిగుమతులు తిరిగి ప్రారంభమయ్యాయి. అమెరికా ఆంక్షలకు ముందు భారత్‌కు ప్రధాన ముడి చమురు సరఫరాదారుల్లో ఇరాన్ ఒకటి. ముఖ్యంగా తక్కువ ధరలు, అనుకూల క్రెడిట్ సౌకర్యాలు, భారత రిఫైనరీలకు అనువైన నాణ్యత కారణంగా ఇరాన్ చమురుకు మంచి డిమాండ్ ఉండేది. భారత్–ఇరాన్ మధ్య జరగనున్న తాజా చర్చలు ఇంధన రంగంలో కొత్త అవకాశాలకు దారితీయవచ్చని నిపుణులు భావిస్తున్నారు. అయితే పూర్తి స్థాయిలో ఇరాన్ చమురు దిగుమతులు పునరుద్ధరించబడేందుకు ఇంకా సమయం పట్టే అవకాశం ఉందని, భవిష్యత్ కొనుగోళ్లు వాణిజ్య ప్రయోజనాలు, అంతర్జాతీయ రాజకీయ పరిణామాలు మరియు ఆంక్షల పరిస్థితులపై ఆధారపడి ఉంటాయని విశ్లేషకులు చెబుతున్నారు. 2015లో భారత్ సుమారు 11 మిలియన్ మెట్రిక్ టన్నుల ముడి చమురును ఇరాన్ నుంచి దిగుమతి చేసుకుంది. అది దేశ మొత్తం చమురు దిగుమతుల్లో 6 శాతం వాటాను కలిగి ఉంది. 2016లో ఈ దిగుమతులు 14 ఎంఎంటీలకు చేరి వాటా 6.7 శాతానికి పెరిగింది. అయితే, 2017లో ఇరాన్ నుంచి దిగుమతులు భారీగా పెరిగాయి. ఆ ఏడాది భారత్ 27 ఎంఎంటీల చమురును కొనుగోలు చేయగా, దేశ మొత్తం చమురు అవసరాల్లో ఇరాన్ వాటా 12.6 శాతానికి చేరుకుంది.

2018లో దిగుమతులు 23 ఎంఎంటీలకు తగ్గినా, ఇరాన్ వాటా 10.4 శాతంగా కొనసాగింది. 2019లో 24 ఎంఎంటీల దిగుమతులతో ఇరాన్ వాటా 10.6 శాతంగా నమోదైంది. అయితే 2019 మేలో అమెరికా ఇరాన్‌పై ఆంక్షలను కఠినతరం చేసి, చమురు కొనుగోలు చేసే దేశాలకు ఇచ్చిన మినహాయింపులను రద్దు చేయడంతో పరిస్థితి పూర్తిగా మారిపోయింది. దీంతో భారత్ ఇరాన్ నుంచి చమురు కొనుగోళ్లను నిలిపి వేయాల్సి వచ్చింది. ఈ ప్రభావం 2020లో స్పష్టంగా కనిపించింది. ఆ ఏడాది భారత్ కేవలం 2 ఎంఎంటీల చమురును మాత్రమే ఇరాన్ నుంచి దిగుమతి చేసుకుంది. దీంతో దేశ మొత్తం చమురు దిగుమతుల్లో ఇరాన్ వాటా 1 శాతం కంటే దిగువకు పడిపోయింది. ఇటీవల నేషనల్ ఇరానియన్ ఆయిల్ కంపెనీ (ఎన్ఐఓసీ) భారత రిఫైనరీలు, వ్యాపార సంస్థలను సంప్రదించి భవిష్యత్ చమురు సరఫరాలపై చర్చలు ప్రారంభించి నట్లు సమాచారం. అయితే భారత రి÷నైరీలు ప్రస్తుతం జాగ్రత్తగా వ్యవహరిస్తున్నాయి. అమెరికా ఆంక్షలపై స్పష్టత, చెల్లింపు విధానాలు, షిప్పింగ్ మరియు బీమా సౌకర్యాలపై భరోసా లభించిన తర్వాతే పెద్ద ఎత్తున కొనుగోళ్లపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. కెప్లర్ డేటా ప్రకారం, జూన్ నెలలో భారత్ రోజుకు సుమారు 73 వేల బ్యారెళ్ల ఇరాన్ ముడి చమురును దిగుమతి చేసుకుంది. ఏప్రిల్‌లో పరిమిత స్థాయిలో పునఃప్రారంభమైన సరఫరాలు క్రమంగా పెరుగుతున్నట్లు ఇది సూచిస్తోంది.



# స్థానిక ఎన్నికల్లో టీడీపీ ఘనవిజయం సాధించాలి: సీఎం

మంత్రాలయం, జూన్ 25: మరో మూడు నెలల్లో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించాలని ఆ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శ్రేణులకు పిలుపునిచ్చారు. కర్ణాటకలోని హోసపేటెలో తుంగభద్ర ప్రాజెక్టు కొత్త గేట్ల ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన అనంతరం, ఆయన కర్నూలు జిల్లా మంత్రాలయం మండలం మాధవరం చేరుకున్నారు. అక్కడ ఏర్పాటు చేసిన తెదేపా శ్రేణుల సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొని మాట్లాడారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, నాయకులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని దిశానిర్దేశం చేశారు. స్థానిక ఎన్నికల్లో గెలిచిన వారికే ప్రాధాన్యత ఉంటుందని, ఓడిపోయిన వారిని పక్కన పెట్టేస్తానని స్పష్టం చేస్తూ, కార్యకర్తలంతా సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు.మంత్రాలయం నియోజకవర్గ తెదేపాలో ఎలాంటి అసమ్మతి, విభేదాలు లేకుండా అందరూ ఒక్కతాటిపైకి వచ్చి గెలుపు కోసం శ్రమించాలని చంద్రబాబు సూచించారు. అధికారం ఉందని ప్రజలకు దూరం కాకూడదని, నిరంతరం ప్రజాక్షేత్రంలో ఉంటేనే 2029 ఎన్నికల్లో మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మంత్రాలయం వైకాపా ఎమ్మెల్యే నియోజకవర్గంలో చిచ్చులు పెడుతున్నారని, ఆయనకు త్వరలోనే బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి నిమ్మల రామానాయుడు, మంత్రాలయం తెదేపా ఇన్‌ఛార్జ్ రాఘవేందర్‌రెడ్డి మరియు భారీ సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సంక్షేమమే అజెండా

**హాస్టళ్ల బిల్లుల చెల్లింపులో జాప్యం వద్దు**

**గురుకులాల బలోపేతంపై డిప్యూటీ సీఎం భట్టి సమీక్ష**

**హాజరైన మంత్రులు పొన్నం, అడ్లూరి**

హైదరాబాద్, జూన్ 25: సంక్షేమమే తమ ప్రజా ప్రభుత్వ ప్రధాన అజెండా అని, హాస్టళ్ల అభివృద్ధి, యువతకు స్వయం ఉపాధి పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి సారించామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. గురువారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పొన్నం ప్రభాకర్‌లతో కలిసి ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖల ఉన్నతాధికారులతో ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. సంక్షేమ విద్యాసంస్థల్లో చదువుతున్న ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య, మెరుగైన మౌలిక సదుపాయాలు అందించడం తమ బాధ్యత అన్నారు. ఇందులో భాగంగా హాస్టళ్లు, గురుకులాల్లో మరమ్మతు పనులను నెల రోజుల్లోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. 2023 నుంచి పెండింగ్‌లో ఉన్న రూ.7.5 కోట్ల మరమ్మతు బిల్లులను ప్రాధాన్యత క్రమంలో తక్షణమే క్లియర్ చేయాలని ఆర్థిక శాఖ అధికారులకు ఆయన సూచించారు.

విద్యార్థులకు సంబంధించిన రెంట్, డైట్, కాస్మెటిక్ ఛార్జీల బిల్లుల చెల్లింపులో ఏమాత్రం జాప్యం జరిగినా తీవ్ర పరిణామాలు ఉంటాయని డిప్యూటీ సీఎం ఈ సందర్భంగా హెచ్చరించారు. బిల్లులను ఎప్పటికప్పుడు ఆర్థిక శాఖకు పంపాలని సంబంధిత కార్యదర్శులను ఆదేశించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత డైట్ ఛార్జీలను 40 శాతం, కాస్మెటిక్ ఛార్జీలను 200 శాతం పెంచిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రైవేట్ భవనాల్లో ఉన్న విద్యార్థులను యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల'కు తరలించే అవకాశాలను పరిశీలించాలన్నారు. యూపీఎస్సీ, గ్రూప్స్ తదితర పోటీ పరీక్షల్లో యువత అత్యధికంగా విజయాలు సాధించేలా స్టడీ సర్కిళ్లను మరింత బలోపేతం చేయనున్నట్లు తెలిపారు. అలాగే, బహుళ అంతస్తుల అంబేద్కర్ భవన నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేసి, 2027 ఏప్రిల్ 14న ప్రారంభించేలా లక్ష్యాలను నిర్దేశించుకోవాలని అధికారులకు సూచించారు. రాజీవ్ యువ వికాసం స్కీమ్‌లో భాగంగా అన్ని స్వయం ఉపాధి పథకాలను పకడ్బందీగా అమలు చేయాలని అధికారులకు భట్టి విక్రమార్క దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ల స్థాపనకు వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియాతో పాటు ఉన్నతాధికారులు అనిత రామచంద్రన్, విజయేంద్ర బొయి, శైలజ తదితరులు పాల్గొన్నారు.


## యూకేలో ఉన్నత విద్య... ప్రపంచ స్థాయి అవకాశాలకు మీ తొలి అడుగు

నేటి పోటీ ప్రపంచంలో అంతర్జాతీయ విద్య విద్యార్థుల భవిష్యత్తును కొత్త స్థాయికి తీసుకెళ్తోంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న విద్యార్థులు తమ విద్యా, ఉద్యోగ మరియు వ్యక్తిగత అభివృద్ధి కోసం విదేశీ విద్యను ఎంచుకుంటున్నారు. ఈ నేపథ్యంలో యునైటెడ్ కింగ్‌డమ్ (యుకె) అత్యంత ప్రజాదరణ పొందిన విద్యా గమ్యస్థానాలలో ఒకటిగా నిలుస్తోంది.

యూకేలోని విశ్వవిద్యాలయాలు ప్రపంచ స్థాయి విద్యా ప్రమాణాలు, ఆధునిక పరిశోధన సదుపాయాలు మరియు పరిశ్రమలకు అనుగుణమైన కోర్సులతో ప్రసిద్ధి చెందాయి. ప్రతి సంవత్సరం లక్షలాది మంది అంతర్జాతీయ విద్యార్థులు యూకేలో ఉన్నత విద్యను అభ్యసిస్తూ తమ కెరీర్‌కు బలమైన పునాది వేస్తున్నారు.

**యూకేలో చదవడం వల్ల కలిగే ప్రయోజనాలు:**

- ప్రపంచ ప్రఖ్యాత విశ్వవిద్యాలయాలలో విద్యను అభ్యసించే అవకాశం
- ఇతర దేశాలతో పోలిస్తే తక్కువ వ్యవధిలో డిగ్రీ మరియు మాస్టర్స్ కోర్సులను పూర్తి చేసే అవకాశం
- చదువుతో పాటు వారానికి నిర్ణీత గంటల పాటు పార్ట్-టైమ్ ఉద్యోగం చేసే అవకాశం
- Graduate Route ద్వారా చదువు పూర్తయ్యాక ఉద్యోగ అవకాశాలను అన్వేషించే అవకాశం
- ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన డిగ్రీలు మరియు అర్హతలు
- బహుళ సంస్కృతులు కలిగిన అంతర్జాతీయ వాతావరణంలో నేర్చుకునే అవకాశం

**మీ విదేశీ విద్య ప్రయాణంలో**
**EXXEELLA Educational Group తోడుగా**

విదేశీ విద్య కోసం సరైన యూనివర్సిటీ ఎంపిక, కోర్సు ఎంపిక, అప్లికేషన్ ప్రక్రియ, వీసా మార్గదర్శకత్వం వంటి అంశాలు విద్యార్థులకు సవాళ్లుగా మారవచ్చు. ఈ దశలో [illegible] విద్యార్థులకు సమగ్ర సహాయాన్ని అందిస్తోంది.


EXXEELLA Educational Group అనుభవజ్ఞులైన కౌన్సిలర్ల ద్వారా విద్యార్థుల విద్యా అర్హతలు, కెరీర్ లక్ష్యాలు మరియు ఆర్థిక పరిస్థితులను విశ్లేషించి సరైన మార్గదర్శకత్వాన్ని అందిస్తుంది. యూనివర్సిటీ అడ్మిషన్లు, డాక్యుమెంటేషన్, స్కాలర్‌షిప్ మార్గనిర్దేశం, వీసా ఫైలింగ్ మరియు ప్రీ-డిపార్చర్ సహాయం వంటి సేవలతో విద్యార్థుల విదేశీ విద్య ప్రయాణాన్ని సులభతరం చేస్తోంది.

యూకేలో బ్యాచిలర్స్, మాస్టర్స్ లేదా ఇతర ఉన్నత విద్యను అభ్యసించాలనే లక్ష్యంతో ఉన్న విద్యార్థులు సరైన ప్రణాళిక మరియు నిపుణుల మార్గదర్శకత్వంతో తమ కలలను సాకారం చేసుకోవచ్చు.

మీ భవిష్యత్తుకు ప్రపంచ స్థాయి అవకాశాల ద్వారం తెరవాలనుకుంటున్నారా? అయితే ఈరోజే మీ [illegible] ప్రారంభించండి.

Let Exxeella guide you to your dream success!

AKHILA GADDAMEEDI
Senior Adviser
Exxeella Education Group
9854422244
akhila@exxeella.com



# హరీష్ రావు అండతో యువకుడికి కొత్త జీవితం

**సిద్దిపేట, జూన్ 25**

సిద్ధిపేట జిల్లా చిన్నకోడూరు మండలం పెద్దకోడూరు గ్రామానికి చెందిన యువకుడు రంజిత్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు అండగా నిలిచారు. ప్రమాదంలో కాలు తీవ్రంగా దెబ్బతిని మంచానికే పరిమితమైన రంజిత్‌కు కృత్రిమ కాలు ఏర్పాటు చేసి కొత్త జీవితాన్ని ప్రసాదించారు. ఈ సహాయం ద్వారా ఆ కుటుంబానికి ఆర్థిక భరోసా కూడా కల్పించారు. వరుకోలు మల్లేశం, సాలవ్వ దంపతుల కుమారుడైన 20 ఏళ్ల రంజిత్ కొద్ది రోజుల క్రితం జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. ప్రమాదం కారణంగా కాలు దెబ్బతినడంతో సాధారణ జీవితానికి దూరమయ్యాడు. చదువులు, భవిష్యత్తుపై ఆందోళన చెందుతూ తీవ్ర మానసిక వేదనకు గురయ్యాడు. కృత్రిమ కాలు అమర్చితేనే తిరిగి నడిచే అవకాశం ఉంటుందని వైద్యులు సూచించారు. అయితే దానికి సుమారు ఎనిమిది లక్షల రూపాయల ఖర్చు




అవుతుందని చెప్పడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. కూలీ పని చేసే తండ్రి, బీడీలు చేసే తల్లి అంత పెద్ద మొత్తాన్ని సమకూర్చలేని పరిస్థితిలో ఉన్నారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక సర్పంచ్ సామల సునీత మధు కుటుంబ సభ్యులను హరీష్ రావు వద్దకు తీసుకెళ్లారు. సమస్యను పూర్తిగా విన్న హరీష్ రావు వెంటనే స్పందించి కుటుంబానికి ధైర్యం చెప్పారు. ఆర్థిక ఇబ్బందుల గురించి ఆలోచించవద్దని, కృత్రిమ కాలు ఏర్పాటు చేసే బాధ్యత తనదేనని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం కేవలం 15 రోజుల్లోనే అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసి సుమారు ఐదు లక్షల రూపాయల వ్యయంతో కృత్రిమ కాలును అందించారు. దీంతో రంజిత్ తిరిగి సాధారణ జీవితంలోకి అడుగుపెట్టే అవకాశం లభించింది. కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ హరీష్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రంజిత్ మాట్లాడుతూ హరీష్ అన్న తనకు కొత్త జీవితాన్ని ఇచ్చారని, జీవితాంతం ఆయనకు రుణపడి ఉంటానని అన్నారు. తమ కుమారుడి భవిష్యత్తుపై ఆశలు కోల్పోయిన సమయంలో అండగా నిలిచిన హరీష్ రావును ఎప్పటికీ మరువలేమని తల్లిదండ్రులు భావోద్వేగంగా పేర్కొన్నారు.

# ఆందోల్‌లో వివాహ వేడుకల్లో మంత్రి

**ఆందోల్, జూన్ 25**

తెలంగాణ వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనరసింహ ఆందోల్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన వివాహ వేడుకలకు హాజరయ్యారు. వివిధ గ్రామాల్లో జరిగిన పెళ్లి కార్యక్రమాల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు, కుటుంబ సభ్యులు మంత్రికి ఘన స్వాగతం పలికారు. వివాహ వేడుకల్లో పాల్గొన్న మంత్రి నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. వారి దాంపత్య జీవితం ఆనందం, ఆరోగ్యం, ఐశ్వర్యాలతో నిండిపోవాలని ఆకాంక్షించారు. కుటుంబ విలువలు, పరస్పర అవగాహనతో ముందుకు సాగాలని సూచించారు. వేడుకలకు హాజరైన బంధుమిత్రులు, కుటుంబ సభ్యులతో మంత్రి ఆప్యాయంగా మాట్లాడారు. వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. స్థానిక ప్రజలతో మమేకమై ప్రాంతీయ అంశాలపై కూడా చర్చించారు. ఆందోల్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో వరుసగా జరిగిన వివాహ కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి ప్రతి కుటుంబానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజల ఆహ్వానాన్ని స్వీకరించి ప్రత్యేకంగా హాజరుకావడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు కూడా మంత్రితో కలిసి వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. నూతన దంపతులతో జ్ఞాపిక చిత్రాలు దిగుతూ వారికి



శుభాభినందనలు తెలిపారు. ప్రజలతో నిరంతరం అనుబంధం కొనసాగించడం తన బాధ్యతగా భావిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నట్లు స్థానిక నాయకులు తెలిపారు. సామాజిక, కుటుంబ కార్యక్రమాల్లో పాల్గొంటూ ప్రజలతో మరింత దగ్గరగా ఉండేందుకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు.

# రాజుపేట పాఠశాలలో నూతన సైన్స్ ల్యాబ్ ప్రారంభం

**ములుగు, జూన్ 25**

ములుగు జిల్లా మంగపేట మండలం రాజుపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతనంగా నిర్మించిన భవనం, సైన్స్ ల్యాబ్‌ను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావుతో కలిసి ఈ విద్యా సదుపాయాలను విద్యార్థులకు అంకితం చేశారు. పాఠశాల అభివృద్ధిలో భాగంగా నిర్మించిన నూతన భవనం, సైన్స్ ల్యాబ్ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో కీలకంగా మారనున్నాయి. ముఖ్యంగా విజ్ఞాన శాస్త్ర విద్యను ప్రయోగాత్మకంగా అభ్యసించే అవకాశాలు మరింత మెరుగుపడనున్నాయి. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు పట్టణ ప్రాంతాల విద్యార్థులతో సమానమైన విద్యా అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. విద్యా రంగ అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. ఆధునిక సదుపాయాలతో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తున్నామని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ హేమంత్ సహదేవరావు



మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించడంలో సైన్స్ ల్యాబ్‌లు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. విద్యార్థులు అందుబాటులో ఉన్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు నాణ్యమైన బోధనకు కూడా ప్రాధాన్యం ఇస్తున్నట్లు అధికారులు తెలిపారు. విద్యార్థుల ప్రతిభను వెలికితీయడానికి అవసరమైన అన్ని వనరులు అందుబాటులో ఉంచుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి లెనిన్ వత్సల్ టోప్పో, ఏటూరునాగారం అదనపు ఎస్పీ మనన్ భట్, గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు రేగ కళ్యాణి, జిల్లా విద్యాశాఖ అధికారి సిద్దార్థ రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు కొత్త సదుపాయాల ప్రారంభంపై ఆనందం వ్యక్తం చేశారు.

## ప్రగతి సమావేశంలో పాల్గొన్న

# డీజీపీ సి.వి. ఆనంద్



**హైదరాబాద్, జూన్ 25**

ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన నిర్వహించిన 52వ ప్రగతి సమావేశంలో తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావుతో పాటు రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కీలక మౌలిక వసతుల ప్రాజెక్టులతో పాటు సైబర్ నేరాలు, డిజిటల్ అరెస్ట్ మోసాల నివారణపై సమావేశంలో ప్రత్యేకంగా చర్చించారు. సైబర్ నేరాలను అరికట్టడంలో కేంద్ర సంస్థలు, రాష్ట్ర ప్రభుత్వాలు, పోలీసు శాఖ, బ్యాంకులు, డిజిటల్ వేదికలు సమన్వయంతో పనిచేయాలని ప్రధాని సూచించారు. సాంకేతికతను దుర్వినియోగం చేస్తున్న మోసగాళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సైబర్ నేరాల నివారణ, ఫిర్యాదుల స్వీకరణ, దర్యాప్తు వ్యవస్థలను మరింత బలోపేతం చేయాలని సమావేశంలో నిర్ణయించారు. బాధితులకు తక్షణ సహాయం అందించడంతో పాటు ఫిర్యాదుల పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. సైబర్ ఫిర్యాదుల నమోదులో ఈ–జీరో ఎఫ్ఐఆర్, జీరో ఎఫ్ఐఆర్ విధానాలను సమర్థంగా అమలు చేయాలని ప్రధాని ఆదేశించారు. ప్రజల్లో అవగాహన పెంచేందుకు విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా డీజీపీ సి.వి. ఆనంద్ మాట్లాడుతూ సైబర్ నేరాల నియంత్రణలో తెలంగాణ పోలీసు శాఖ ముందంజలో ఉందన్నారు. డిజిటల్ అరెస్ట్ పేరుతో వచ్చే బెదిరింపు కాల్స్‌ను నమ్మవద్దని, అలాంటి ఘటనలు ఎదురైతే వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్‌కు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు. తెలంగాణలో సైబర్ భద్రతను మరింత బలోపేతం చేస్తూ ప్రజల రక్షణ కోసం అన్ని స్థాయిల్లో చర్యలు కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు.

# మంగపేటలో మండల పరిషత్ భవనానికి శంకుస్థాపన

**ములుగు, జూన్ 25**

మంగపేట మండల కేంద్రంలో నూతన మండల ప్రజా పరిషత్ కార్యాలయ భవన నిర్మాణ పనులకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క శంకుస్థాపన చేశారు. జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావుతో కలిసి భవన నిర్మాణ పనులను ప్రారంభించారు. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో కార్యాలయ భవనాల నిధులతో రూ. 1.50 కోట్ల వ్యయంతో ఈ భవనాన్ని నిర్మించనున్నారు. ఆధునిక వసతులతో కూడిన ఈ భవనం ద్వారా మండల స్థాయి పరిపాలనా సేవలు మరింత సమర్థంగా అందుబాటులోకి రానున్నాయి. ప్రజలకు ఒకేచోట వివిధ సేవలు అందేలా ప్రణాళిక రూపొందించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం



ఇస్తోందన్నారు. పరిపాలనా వ్యవస్థను ప్రజలకు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా కొత్త కార్యాలయ భవనాల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల అమలులో ఇలాంటి మౌలిక వసతులు కీలకమని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ హేమంత్ సహదేవ రావు మాట్లాడుతూ భవన నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా నిర్ణీత గడువులో పూర్తి చేయా లని అధికారులను ఆదేశించారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అన్ని సౌకర్యాలతో భవనాన్ని నిర్మించాలని సూచించారు. కార్యక్రమంలో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి లెనిన్ వత్సల్ టోప్పో, గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు రేగ కళ్యాణి, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. నూతన భవనం నిర్మాణంతో మండల పరిపాలనా వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని అభిప్రాయపడ్డారు.




## మత్తు రహిత

# సమాజమే లక్ష్యం

**భువనగిరి, జూన్ 25**

మత్తు పదార్థాల రహిత సమాజ నిర్మాణమే పోలీసు శాఖ లక్ష్యమని యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ పేర్కొన్నారు. భువనగిరి పట్టణంలోని న్యూ హోప్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా మత్తు విముక్తి, పునరావాస కేంద్రాన్ని ఆయన సందర్శించారు. అక్కడ చికిత్స పొందుతున్న వ్యక్తులతో ముఖాముఖి మాట్లాడి పలు సూచనలు చేశారు. వ్యసనం అనేది ఒక తప్పు నిర్ణయం కావొచ్చని, కానీ పునరావాసం జీవితంలో కొత్త ప్రారంభానికి అవకాశం కల్పిస్తుందని ఎస్పీ తెలిపారు. పునరావాస కేంద్రం శిక్షించే స్థలం కాదని, వ్యక్తుల జీవితాలను సానుకూల దిశగా మార్చే వేదిక అని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జీవితంలో ముందుకు సాగాలని సూచించారు.

కేంద్రంలో చికిత్స పొందుతున్న వ్యక్తులతో మాట్లాడిన ఎస్పీ వారు మత్తు పదార్థాలకు ఎలా బానిసలయ్యారనే విషయాలను తెలుసుకున్నారు.



## ఓటరు వివరాల సవరణలో

# అప్రమత్తంగా ఉండాలి

**హైదరాబాద్, జూన్ 25**

హైదరాబాద్‌లో ఓటరు వివరాల ప్రత్యేక సవరణ ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రజలకు కీలక సూచనలు చేశారు. అర్హత ఉన్న ఒక్క ఓటు కూడా జాబితా నుంచి తొలగిపోకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైనదని పేర్కొన్నారు. ప్రత్యేక సవరణ ప్రక్రియలో భాగంగా ఇంటింటికీ వెళ్లే బూత్ స్థాయి అధికారులు అందించే ఎన్యూమరేషన్ ఫారాలను ప్రజలు తప్పనిసరిగా నింపి సమర్పించాలని మంత్రి సూచించారు. వ్యక్తిగత వివరాలు, కుటుంబ సభ్యుల వివరాలు, చిరునామా వంటి సమాచారాన్ని సక్రమంగా నమోదు చేయాలని కోరారు. తప్పులు లేకుండా వివరాలు అందించడం ద్వారా భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తకుండా ఉంటాయని తెలిపారు.



## పేదలకు సమీపంలోనే ఇందిరమ్మ ఇండ్లు:

# పొంగులేటి

**హైదరాబాద్, జూన్ 25**

పేదల సొంతింటి కలను సాకారం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. పేదల జీవనోపాధి, పిల్లల విద్య, కుటుంబ జీవన విధానానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వారు ప్రస్తుతం నివసిస్తున్న ప్రాంతాలకు సమీపంలోనే క్యూర్ పరిధిలో పది అంతస్తుల భవనాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపడుతున్నామని వెల్లడించారు. గురువారం సచివాలయంలో తన కార్యాలయంలో క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, ఆర్డీఓ, తహసీల్దార్ కార్యాలయాల శాశ్వత భవనాల నిర్మాణం, భద్రాచలం దేవస్థానం అభివృద్ధి అంశాలపై అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా పేదలకు గౌరవప్రదమైన నివాస వసతి కల్పించడంపై ప్రభుత్వం దృష్టి సారించిందని తెలిపారు.



## యాతాలకుంట టన్నెల్ పనులపై కలెక్టర్ల సమీక్ష

**సత్తుపల్లి, జూన్ 25**

సత్తుపల్లి మండలం యాతాలకుంట వద్ద కొనసాగుతున్న టన్నెల్ నిర్మాణ పనులను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్, ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సంయుక్తంగా పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతి, నాణ్యత, భద్రతా ప్రమాణాలు, సాంకేతిక అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. టన్నెల్ నిర్మాణ పనుల ప్రస్తుత స్థితిని పరిశీలించిన కలెక్టర్లు మిగిలిన పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ప్రాజెక్టు నిర్దేశిత గడువులో పూర్తయ్యేలా సమగ్ర కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. పనుల అమలులో సమన్వయం మరింత పెంచాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ ఆగస్టు నెలలోపే టన్నెల్ నిర్మాణ పనులు పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

## పారిశుద్ధ్య పనులపై కమిషనర్ ఆకస్మిక తనిఖీ

**హైదరాబాద్, జూన్ 25**

పారిశుద్ధ్య నిర్వహణను మరింత సమర్థవంతంగా చేపట్టేందుకు కమిషనర్ క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఇంటింటికీ చెత్త సేకరణ ప్రక్రియను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. నగర పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇస్తూ సేవల్లో ఎలాంటి అంతరా యం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ చెత్త సేకరణ పనితీరును కమిషనర్ పరిశీలించారు. చెత్త సేకరణ వాహనాల నిర్వహణ, సిబ్బంది పనితీరు, ప్రజలకు అందుతున్న సేవలపై ఆరాతీశారు. సేవలు అందని ప్రాంతాలు ఏమైనా ఉన్నాయా అనే అంశాన్ని కూడా పరిశీలించారు. చెత్త సేకరణ వాహనాల డ్రైవర్లు, పారిశుద్ధ్య కార్మికులతో కమిషనర్ నేరుగా మాట్లాడారు. వారు ఎదుర్కొం టున్న సమస్యలు, అవసరమైన సౌకర్యా లపై వివరాలు తెలుసుకు న్నారు. పారిశుద్ధ్య సిబ్బంది నగర పరిశుభ్రతలో కీలక పాత్ర పోషిస్తున్నారని అభినందిం చారు. నగరంలోని ప్రతి ఇంటికి చెత్త సేకరణ సేవలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కమిషనర్ స్పష్టం చేశారు.





## పాలకూరి శేఖర్ గౌడ్ కుటుంబానికి ఆర్థిక సాయం

**నల్లగొండ, జూన్ 25**

నల్లగొండ జిల్లా అన్నెపర్తి గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, పాత్రికేయుడు పాలకూరి శేఖర్ గౌడ్ ఇటీవల ఆకస్మికంగా మృతిచెందిన నేపథ్యంలో ఆయన కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ ఆర్థిక సాయం అందజేసింది. మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి పార్టీ తరఫున ఆర్థిక సహాయాన్ని అందించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు ఈ సహాయ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పార్టీ నాయకులు తెలిపారు. శేఖర్ గౌడ్ కుటుంబ సభ్యులను కలిసి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కుటుంబం ఎదుర్కొంటున్న పరిస్థితులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో శేఖర్ గౌడ్ చేసిన సేవలను స్మరించుకున్నారు. ఉద్యమ స్ఫూర్తితో పనిచేసిన వ్యక్తిగా ఆయన గుర్తుండిపోతారని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులకు పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, ఇతర పార్టీ నాయకులు కూడా పరామర్శ కార్యక్రమంలో పాల్గొన్నారు. శేఖర్ గౌడ్ మృతితో కుటుంబం తీవ్ర విషాదంలో ఉందని పేర్కొంటూ వారికి ధైర్యం చెప్పారు.

# కస్తూర్బా పాఠశాలలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**జగిత్యాల, జూన్ 25**



మేడిపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యా బోధన, వసతులు, విద్యార్థులకు అందు తున్న సేవలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా తరగతి గదులను సంద ర్శించి విద్యార్థులతో మమేకమయ్యారు. తరగతి గదుల్లో విద్యార్థులతో మాట్లాడిన కలెక్టర్ వారి అభ్యాస స్థాయిని తెలుసుకున్నారు. పలు అంశా లపై ప్రశ్నలు అడుగుతూ విద్యా ప్రమాణాలను పరిశీ లించారు. విద్యార్థులకు స్వయంగా కొన్ని పాఠాలను బోధించి చదువుపై ఆసక్తిని పెంపొందించేలా సూచనలు చేశారు. మధ్యాహ్న భోజన పథకం అమలును కూడా కలెక్టర్ పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం అందిస్తు న్నారా లేదా అనే విషయా న్ని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంత రం విద్యార్థులతో కలిసి సహ పంక్తి భోజనం చేసి ఆహార నాణ్యతను పరిశీలించారు. భోజనం నాణ్యం ఓగా అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. పాఠశాల ఆవరణలో పరిశుభ్రత, వసతి గదుల నిర్వహణ, తాగునీరు, ఇతర మౌలిక సదుపాయాలను కూడా పరిశీలిం చారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పాఠశాల నిర్వహణలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సూచించారు.

# ఓటరు జాబితా సవరణకు కలెక్టర్ శ్రీకారం

**ఆదిలాబాద్, జూన్ 25**



ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ రాజర్షిషా గురువారం ఎన్యుమరేషన్ ఫారాన్ని స్వయంగా నింపి సమర్పించారు. జూన్ 25 నుంచి జూలై 24 వరకు నిర్వహిం చనున్న ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు బూత్ స్థాయి అధికారులు, సూపర్వైజర్లు, ఎన్నికల అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ప్రతి అర్హత గల ఓటరిని గుర్తించి వారి వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. దీనివల్ల పారదర్శ కమైన, విశ్వసనీయమైన ఓటరు జాబితాను రూపొందిం చగలమని పేర్కొన్నారు. ఓటరు జాబితాలో ఎలాంటి పొరపాట్లు చోటుచేసుకోకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లి ప్రజల సందేహాలను నివృత్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమం ప్రారంభమైన తొలి రెండు నుంచి మూడు రోజుల్లోనే ప్రతి ఇంటికి ఎన్యుమరేషన్ ఫారాలు పంపిణీ చేయాలని, అనంతరం వాటిని సేకరించి వివరాలను ధ్రువీక రించాలని ఆదేశించారు. ప్రజలకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. నిరక్షరాస్యులు, వృద్ధులు, దివ్యాంగులు, స్వయంగా ఫారాలు నింపలేని వారికి పూర్తిస్థాయిలో సహాయం అందించాలని చెప్పారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరి పేరు జాబితాలో నమోదయ్యేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.



## ప్రతి విద్యార్థి యాంటీ డ్రగ్ సైనికుడిగా మారాలి

**ఆదిలాబాద్, జూన్ 25**

మత్తు పదార్థాల నిర్మూలనలో యువత కీలక పాత్ర పోషించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పిలుపునిచ్చారు. ఆదిలాబాద్‌లో నిర్వహించిన డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ప్రతి విద్యార్థి యాంటీ డ్రగ్ సైనికుడిగా మారి సమాజంలో చైతన్యం తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడిన ఎస్పీ మత్తు పదార్థాల వినియోగం వ్యక్తిగత జీవితాన్ని, కుటుంబాలను, సమాజాన్ని తీవ్రంగా దెబ్బతీస్తుందని అన్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండి విద్య, క్రీడలు, వ్యక్తిత్వ వికాసంపై దృష్టి సారించాలని సూచించారు. మత్తు పదార్థాల ముప్పుపై అవగాహన పెంపొందించేందుకు విద్యార్థులు తమ కుటుంబ సభ్యులు, స్నేహితుల్లో కూడా చైతన్యం తీసుకురావాలని కోరారు. యువత సరైన దిశలో ముందుకు సాగితేనే మత్తు రహిత సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అనంతరం ఎస్పీ విద్యార్థులతో కలిసి సామూహిక భోజనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారి సమస్యలు, చదువుకు సంబంధించిన అంశాలు, భవిష్యత్తు లక్ష్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో స్నేహపూర్వకంగా మమేకమయ్యారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి అవసరమైన సహకారం అందిస్తామని ఎస్పీ హామీ ఇచ్చారు. యువత మంచి లక్ష్యాలతో ముందుకు సాగాలని, సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. మత్తు పదార్థాల నిర్మూలనకు పోలీసు శాఖ కట్టుబడి ఉందని ఎస్పీ స్పష్టం చేశారు.

## నషా ముక్త్ భారత్ వారోత్సవాలకు శ్రీకారం

**ఆదిలాబాద్, జూన్ 25**

మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'మిషన్ పరివర్తన్ – నషా ముక్త్ భారత్ సప్తాహ్' కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాజర్షిషా, మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అంతకుముందు స్థానిక ఇందిరా ప్రియదర్శిని స్టేడియం నుంచి జిల్లా పరిషత్ సమావేశ మందిరం వరకు భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. కలెక్టర్ రాజర్షిషా జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. యువత, విద్యార్థులు, అంగన్‌వాడీ సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని మత్తు పదార్థాల వ్యతిరేక నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం వ్యక్తిగత జీవితంతో పాటు కుటుంబాలు, సమాజంపై కూడా తీవ్ర ప్రభావం చూపుతుందని అన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి విద్య, ఉపాధి, వ్యక్తిత్వ వికాసంపై దృష్టి సారించాలని సూచించారు. మత్తు రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. నషా ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కలెక్టర్ ప్రశంస పత్రాలు అందజేశారు.




# ప్రజాపాలన ప్రగతి ప్రణాళికతో విశిష్ట ప్రగతి

**గద్వాల, 25**



అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడంతో పాటు ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కరించడం, సమగ్ర అభివృద్ధి సాధించడమే ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ప్రధాన లక్ష్యమని జిల్లా ప్రత్యేక అధికారి, మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ శృతి ఓజా పేర్కొన్నారు. ఐడీఓసీ సమావేశ మందిరంలో నిర్వహించిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. గ్రామ, వార్డు సభల ద్వారా క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను గుర్తించడం జరిగిందని శృతి ఓజా తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు ఆయా శాఖల పనితీరును ప్రజలకు వివరించే అవకాశం ఈ కార్యక్రమం ద్వారా లభించిందన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన పది అంశాల ప్రణాళిక కింద నిర్వహించిన కార్యక్రమాలు విజయవంతమయ్యాయని చెప్పారు. వివిధ శాఖల్లో గుర్తించిన సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాల సమస్యలు ఉంటే వాటిని వెంటనే పరిష్కరించేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిరంతర ప్రక్రియగా కొనసాగాలని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లాలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికను విజయవంతంగా అమలు చేశామని తెలిపారు.



## ప్రజాపాలన విజయాలను ప్రతిబింబించిన ఛాయాచిత్ర ప్రదర్శన

**గద్వాల, జూన్ 25**

జోగులాంబ గద్వాల జిల్లాలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కింద సాధించిన అభివృద్ధి, సంక్షేమ విజయాలను ప్రతిబింబించే ఛాయాచిత్ర ప్రదర్శనను జిల్లా ప్రత్యేక అధికారి, మహిళా అభివృద్ధి--శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ శృతి ఓజా, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పరిశీలించారు. ఐడీఓసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శనకు అధికారులు, సిబ్బంది హాజరయ్యారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వివిధ శాఖలు చేపట్టిన కార్యక్రమాలు, ప్రజలకు అందించిన సేవలు, సాధించిన విజయాలను ఛాయాచిత్రాల రూపంలో ప్రదర్శించారు. ప్రభుత్వ కార్యక్రమాల అమలు తీరును ప్రజలకు చేరువ చేసేలా ఈ ప్రదర్శనను రూపొందించారు. విద్య, వైద్యం, వ్యవసాయం, మహిళా--శిశు సంక్షేమం, పోలీసు, అటవీ, ఉద్యానవనం, క్రీడలు, గ్రామీణాభివృద్ధి తదితర శాఖలు చేపట్టిన కార్యక్రమాలను ప్రత్యేకంగా ప్రదర్శించారు. జిల్లాలో అమలైన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలు, ప్రజా భాగస్వామ్య కార్యక్రమాల వివరాలను అధికారులు వివరించారు. ప్రదర్శనలోని ప్రతి విభాగాన్ని ప్రత్యేక అధికారి శృతి ఓజా ఆసక్తిగా పరిశీలించారు. వివిధ శాఖలు చేపట్టిన కార్యక్రమాలు ప్రజలకు ఉపయోగపడేలా అమలవుతున్న తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జిల్లాలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కింద చేపట్టిన కార్యక్రమాలు ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా కొనసాగుతున్నాయని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యల పరిష్కారం, సంక్షేమ పథకాల అమలుకు అధికారులు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.



## ఓటరు జాబితా సవరణకు కలెక్టర్ శ్రీకారం

**ఖమ్మం, జూన్ 25**

ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ గురువారం స్వయంగా వ్యక్తిగత ఎన్యుమరేషన్ ఫారాన్ని నింపి సమర్పించారు. ఖమ్మం నగరంలోని 46వ డివిజన్ పరిధిలోని కలెక్టర్ శిబిర కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని ఓటరు జాబితా సవరణ ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. జూన్ 25 నుంచి జూలై 24 వరకు నిర్వహించనున్న ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం పారదర్శకమైన, విశ్వసనీయమైన ఓటరు జాబితా రూపొందించడమేనని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ప్రతి అర్హత గల ఓటరిని గుర్తించి వారి వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని అధికారులకు సూచించారు. బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకుని కార్యక్రమంపై అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలకు ఉన్న సందేహాలను నివృత్తి చేస్తూ తొలి రెండు నుంచి మూడు రోజుల్లో ప్రతి ఇంటికి ఎన్యుమరేషన్ ఫారాలు పంపిణీ చేయాలని సూచించారు. అనంతరం వాటిని సేకరించి వివరాలను ధ్రువీకరించాలని తెలిపారు. నిరక్షరాస్యులు, వృద్ధులు, దివ్యాంగులు, ఫారాలు స్వయంగా నింపలేని వారికి పూర్తి సహకారం అందించాలని అధికారులకు సూచించారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరి పేరు జాబితాలో నమోదయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పేర్కొన్నారు. 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువతను కొత్త ఓటర్లుగా నమోదు చేయాలని, నివాసం మారిన వారి వివరాలను సక్రమంగా నమోదు చేయాలని కలెక్టర్ చెప్పారు. ఒక వ్యక్తికి ఒకే ఓటు ఉండేలా ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు.

# భారత్--ఐర్లాండ్ టీ20 మ్యాచ్‌ల సమయాల్లో మార్పు

**. బెల్‌ఫాస్ట్, జూన్ 25**

భారత్--ఐర్లాండ్ మధ్య జరగనున్న రెండు టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌ల ప్రారంభ సమయాల్లో మార్పు చేసినట్లు క్రికెట్ ఐర్లాండ్ ప్రకటించింది. తొలుత సాయంత్రం 7 గంటలకు ప్రారంభం కావాల్సిన మ్యాచ్‌లు ఇప్పుడు సాయంత్రం 6 గంటలకే ప్రారంభం కానున్నాయి. జూన్ 28న జరగనున్న రెండో టీ20 మ్యాచ్ సమయం, అదే రోజు మహిళల ప్రపంచకప్‌లో భారత్--ఆస్ట్రేలియా మ్యాచ్‌తో కలిసిపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రసార భాగస్వాములతో చర్చల అనంతరం మ్యాచ్ సమయాన్ని ముందుకు మార్చినట్లు అధికారులు వెల్లడించారు. ఈ రెండు మ్యాచ్‌లు బెల్‌ఫాస్ట్‌లోని సివిల్ సర్వీస్ క్రికెట్ క్లబ్ వేదికగా జూన్ 26, 28 తేదీల్లో జరగనున్నాయి. ఈ సిరీస్ ద్వారా శ్రేయస్ అయ్యర్ భారత టీ20 జట్టుకు కొత్త కెప్టెన్‌గా బాధ్యతలు



స్వీకరించనుండగా, ఐర్లాండ్ జట్టుకు లోర్కన్ టక్కర్ నాయకత్వం వహించనున్నారు. మ్యాచ్ సమయ మార్పుతో అభిమానులకు రెండు కీలక క్రికెట్ మ్యాచ్‌లను సజావుగా వీక్షించే అవకాశం లభించనుంది.

# భారత క్రికెట్ చరిత్రను మార్చిన రోజు

**లండన్, జూన్ 25**

భారత క్రికెట్ దిశను పూర్తిగా మార్చేసిన చారిత్రాత్మక రోజు జూన్ 25. 1983లో ఇదే రోజున కపిల్ దేవ్ నేతృత్వంలోని టీమిండియా ప్రపంచ క్రికెట్‌ను ఏలుతున్న వెస్టిండీస్‌ను ఓడించి తొలి వన్డే ప్రపంచకప్‌ను గెలుచుకుంది. లార్డ్స్ మైదానంలో జరిగిన ఆ ఫైనల్ మ్యాచ్‌లో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన భారత్, వెస్టిండీస్ పేస్ దాడిని ఎదుర్కోలేక 60 ఓవర్లలో 183 పరుగులకే ఆలౌట్ అయింది. తక్కువ స్కోరు అయినప్పటికీ భారత బౌలర్లు అద్భుత ప్రదర్శన చేసి విండీస్ జట్టును 140 పరుగులకే కుప్పకూల్చారు. దీంతో భారత్ 43 పరుగుల తేడాతో చారిత్రాత్మక విజయాన్ని అందు కుంది. ఈ మ్యాచ్‌లో కీలక మలుపుగా నిలిచింది వివ్ రిచర్డ్స్ ఇచ్చిన క్యాచ్. కెప్టెన్ కపిల్ దేవ్ వెనక్కి పరుగెత్తుతూ తీసిన ఆ అద్భుత క్యాచ్ మ్యాచ్ గమనాన్నే మార్చేసింది. ఆ వికెట్ తర్వాత వెస్టిండీస్ పతనం ప్రారంభమై చివరకు ఓటమికి దారితీసింది. ఈ విజయంతో భారత్‌లో క్రికెట్ కేవలం ఆటగా కాకుండా ఒక భావోద్వేగంగా మారిందని విశ్లేషకులు చెబుతున్నారు. తరువాతి తరంలో సచిన్ టెండూల్కర్ వంటి దిగ్గజాల ఎదుగుదలకు ఈ విజయం స్ఫూర్తిగా నిలిచింది. అంతేకాకుండా భారత క్రికెట్ బోర్డు ప్రపంచ స్థాయిలో శక్తివంతమైన సంస్థగా ఎదగడానికి ఈ రోజు పునాది వేసినట్టుగా భావిస్తారు.



# ఇంగ్లండ్ వన్డే సిరీస్ జట్టుపై మంజ్రేకర్ విమర్శలు..

## జైస్వాల్ పక్కన పెట్టడంపై చర్చ

**ముంబై, జూన్ 25**

ఇంగ్లండ్‌తో జరగనున్న వన్డే సిరీస్ కోసం భారత జట్టును ప్రకటించిన నేపథ్యంలో సెలక్షన్ నిర్ణయాలపై మాజీ క్రికెటర్, వ్యాఖ్యాత సంజయ్ మంజ్రేకర్ తీవ్ర విమర్శలు చేశారు. ముఖ్యంగా ఫామ్‌లో ఉన్న యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్‌ను జట్టులోకి తీసుకోకపోవడాన్ని ఆయన ప్రశ్నిం చారు. మంజ్రేకర్ మాట్లాడుతూ, జైస్వాల్ తన చివరి మూడు వన్డేల్లో అద్భుత ప్రదర్శన చేసినప్పటికీ అతనికి అవకాశం ఇవ్వకపోవడం కఠినమైన నిర్ణయమని అభిప్రాయపడ్డారు. "అలాంటి ఫామ్‌లో ఉన్న ఆటగాడిని పక్కనపెట్టడం అన్యాయం" అని ఆయన వ్యాఖ్యానించారు. అదే సమయంలో కెప్టెన్ రోహిత్ శర్మ ఎంపికపై కూడా ఆయన పరోక్ష వ్యాఖ్యలు చేశారు. స్టార్ ఆటగాళ్ల ప్రాధాన్యత ఆధారంగా కాకుండా, పూర్తిగా ప్రదర్శన ఆధారంగానే జట్టు ఎంపిక జరగాలని అన్నారు. భారత క్రికెట్‌లో పెద్ద పేర్ల ప్రభావం ఎక్కువగా ఉండటంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. "సెలక్షన్ అనేది వ్యక్తుల కోసం కాకుండా భారత క్రికెట్ భవిష్యత్తు కోసం ఉండాలి" అని మంజ్రేకర్ స్పష్టం చేశారు. రాబోయే ప్రపంచకప్ ప్రణాళికల్లో రోహిత్ పాత్రపై కూడా స్పష్టత అవసరమని సూచించారు. ఇదే సమయంలో యువ ఆటగాడు వైభవ్ సూర్యవంశీ భవిష్యత్తులో మరింత మెరుగైన ప్రదర్శన ఇవ్వాలని ఆయన ఆకాంక్షించారు.



## గాలేలో భారత ఏ జట్టు దుమ్మురేపిన బ్యాటింగ్..

# తొలి రోజే 333 పరుగులు

**గాలే, జూన్**

శ్రీలంక ఎ భారత ఏ జట్టు మరోసారి బ్యాటింగ్‌లో చెలరేగింది. గాలే స్టేడియంలో జరుగుతున్న తొలి అనధికారిక టెస్టులో మొదటి రోజే 4 వికెట్ల నష్టానికి 333 పరుగులు చేసి ఆధిపత్యం ప్రదర్శించింది.యువ ఓపెనర్ సాయి సుదర్శన్ అద్భుత సెంచరీతో (132 పరుగులు) భారత ఇన్నింగ్స్‌కు బలమైన పునాది వేశాడు. అతనితో పాటు ఆయుష్ పాండే 25 పరుగులు చేసి మంచి ఆరంభ భాగస్వా మ్యం అందించాడు. తర్వాత క్రీజులోకి వచ్చిన దేవ్‌దత్ పడిక్కల్ (12), రుతురాజ్ గైక్వాడ్ (22) పెద్దగా రాణించలేకపోయారు. అయితే సాయి సుదర్శన్ మాత్రం తన దూకుడు కొనసాగిస్తూ స్కోరు బోర్డును ముందుకు నడిపించాడు. లంక బౌలర్లలో చమిక గుణశేఖర కీలక వికెట్ సాధించగా, ఆ తర్వాత ధ్రువ్ జురెల్ మరియు షేక్ రషీద్ ఇన్నింగ్స్‌ను నిలబెట్టారు.




# కోహ్లీ వన్8 షూస్‌కు భారీ స్పందన..

## 24 గంటల్లోనే లక్షన్నర జతలు అమ్మకం

**ముంబై, జూన్ 25**

టీమిండియా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ మరోసారి తన బ్రాండ్ విలువతో వార్తల్లో నిలిచాడు. ఆయన ప్రారంభించిన 'వన్8' గ్లోబల్ షూ బ్రాండ్ లాంచ్ అయిన కేవలం 24 గంటల్లోనే లక్షన్నర జతలు అమ్ముడై సరి కొత్త రికార్డు సృష్టించాయి. ఈ అమ్మకాలతో ఒక్కరోజులోనే రూ.138 కోట్లకు పైగా ఆదాయం వచ్చినట్లు మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. క్రీడా రంగంలో మాత్రమే కాకుండా వ్యాపార ప్రపంచంలోనూ కోహ్లీకి ఉన్న క్రేజ్ ఈ ఫలితాలతో స్పష్టమవుతోందని నిపుణులు చెబుతున్నారు. ఈ షూస్ ధరను కోహ్లీ టెస్ట్ క్రికెట్‌లో సాధించిన 9,230 పరుగులకు గుర్తుగా రూ.9,230గా నిర్ణయించడం ప్రత్యేక ఆకర్షణగా మారింది. ప్రీ-బుకింగ్ ఆధారంగా మాత్రమే అమ్మకాలు జరగడంతో అభిమానుల్లో భారీ ఆసక్తి నెలకొంది.



# ఐర్లాండ్ టీ20 సిరీస్‌కు టీమిండియా ఓపెనింగ్ సవాల్..

## నలుగురు ఆటగాళ్ల మధ్య తీవ్ర పోటీ

**ముంబై, జూన్ 25**

ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 విజయానంతరం కొత్త రోడ్‌మ్యాప్‌తో ముందుకు సాగుతున్న టీమిండియా, ఐర్లాండ్ పర్యటనలో తొలి టీ20 సిరీస్‌కు సిద్ధమైంది. ఈ నెల 26 నుంచి ప్రారంభమయ్యే రెండు మ్యాచ్‌ల సిరీస్‌కు ముందు తుది జట్టు ఎంపికపై భారీ చర్చ జరుగుతోంది. ప్రత్యేకంగా ఓపెనింగ్ స్థానాల కోసం నలుగురు స్టార్ ఆటగాళ్లు పోటీ పడుతుండటంతో సెలెక్షన్ కమిటీకి ఇది పెద్ద సవాల్‌గా మారింది. యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ అంతర్జాతీయ అరంగేట్రానికి సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. ఇటీవల దేశవాళీ క్రికెట్‌తో పాటు ఐపీఎల్‌లోనూ ఆకట్టుకున్న అతను ఐర్లాండ్‌తో తొలి టీ20లో ఓపెనర్‌గా బరిలోకి దిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. అయితే, ప్రస్తుత జట్టులో స్థిరంగా ఉన్న అభిషేక్ శర్మ స్థానాన్ని మార్చే అవకాశం లేదని విశ్లేషకులు భావిస్తున్నారు. దాంతో వైభవ్ సూర్యవంశీతో కలిసి ఇన్నింగ్స్ ప్రారంభించే మరో ఓపెనర్ ఎవరో అనే ఉత్కంఠ నెలకొంది. ఇక వికెట్ కీపర్ బ్యాటర్ సంజూ శాంసన్ ఓపెనింగ్ స్థానం నుంచి మిడిలార్డర్‌కు మారే అవకాశం ఉన్నట్లు సమాచారం. గత ప్రపంచకప్‌లో ఓపెనర్‌గా మంచి ప్రదర్శన చేసినప్పటికీ, తాజా సమీకరణాల కారణంగా అతనికి ఐదో స్థానంలో అవకాశం దక్కవచ్చని తెలుస్తోంది. ఇషాన్ కిషన్ మూడో స్థానంలో స్థిరపడటంతో పాటు, హార్దిక్ పాండ్యా గాయం కారణంగా జట్టుకు దూరమవ్వడంతో మిడిలార్డర్ సమీకరణాల్లో మార్పులు తప్పడం లేదు. తిలక్ వర్మ భవిష్యత్తు కూడా తుది జట్టు ఎంపికపై ఆధారపడి ఉంది. ఇక నాలుగో స్థానంలో శ్రేయస్ అయ్యర్ కీలక బాధ్యతలు చేపట్టనున్నట్లు సమాచారం. మొత్తం మీద ఓపెనింగ్ కాంబినేషన్ నుంచి మిడిలార్డర్ సర్దుబాట్ల వరకు టీమిండియా సెలెక్షన్ కమిటీకి ఈ సిరీస్ పెద్ద పరీక్షగా మారింది.






# న్యూజిలాండ్‌కు ఎదురుదెబ్బ

**నాటింగ్‌హమ్, జూన్ 25,**

ఇంగ్లండ్‌తో జరుగుతున్న టెస్టు సిరీస్‌లో నిర్ణయాత్మక మూడో మ్యాచ్‌కు ముందు న్యూజిలాండ్ జట్టుకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. కీలక ఆటగాళ్లు మ్యాట్ హెన్రీ, గ్లెన్ ఫిలిప్స్ గాయాల కారణంగా చివరి టెస్టుకు దూరమయ్యారు. కెన్నింగ్‌టన్ ఓవల్‌లో జరిగిన రెండో టెస్టులో న్యూజిలాండ్ విజయంలో వీరిద్దరూ కీలక పాత్ర పోషించారు. గ్లెన్ ఫిలిప్స్ తొలి ఇన్నింగ్స్‌లో శతకం సాధించగా, మ్యాట్ హెన్రీ రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి 11 వికెట్లు తీసి ఇంగ్లండ్ బ్యాటింగ్‌ను కుదేలు చేశాడు. న్యూజిలాండ్ క్రికెట్ తెలిపిన వివరాల ప్రకారం, హెన్రీ ఎడమ కాలి పిక్క కండరంలో స్వల్ప చీలికకు గురయ్యాడు. అతడు కోలుకోవడానికి రెండు నుంచి నాలుగు వారాల సమయం పట్టే అవకాశం ఉంది. మరోవైపు పక్కటెముకల నొప్పితో బాధపడుతున్న గ్లెన్ ఫిలిప్స్ కూడా మూడో టెస్టుకు అందుబాటులో ఉండడని జట్టు యాజమాన్యం వెల్లడించింది. ఇప్పటికే సిరీస్‌ను సమం చేసిన న్యూజిలాండ్, మూడో టెస్టులో గెలిచి సిరీస్‌ను సొంతం చేసుకోవాలని భావిస్తున్న సమయంలో ఈ ఇద్దరు ఆటగాళ్లు దూరం కావడం జట్టుకు పెద్ద లోటుగా మారింది.



## మూడేళ్ల తర్వాత బ్రెజిల్ జెర్సీలో

# నెయ్‌మార్ పునరాగమనం..

**మియామి, జూన్ 25**


ఫుట్‌బాల్ ప్రపంచం ఆసక్తిగా ఎదురుచూసిన క్షణం చివరకు సాకారమైంది. బ్రెజిల్ స్టార్ ఆటగాడు నెయ్‌మార్ దాదాపు మూడేళ్ల (981 రోజులు) విరామం తర్వాత జాతీయ జట్టు జెర్సీని తిరిగి ధరించాడు. ఫిఫా ప్రపంచకప్ 2026 గ్రూప్-సి మ్యాచ్‌లో స్కాట్లాండ్‌తో జరిగిన పోరులో నెయ్‌మార్ 76వ నిమిషంలో సబ్‌స్టిట్యూట్‌గా మైదానంలోకి అడుగు పెట్టాడు. అతను వార్మప్ చేస్తున్న క్షణాల నుంచే స్టేడియంలో అభిమానులు కరతాళ ధ్వనులతో ఉత్సాహం వ్యక్తం చేశారు. 2023 అక్టోబర్‌లో ఉరుగ్వేతో జరిగిన మ్యాచ్‌లో తీవ్రమైన మోకాలి గాయంతో అతను ఆటకు దూరమయ్యాడు. శస్త్రచికిత్స తర్వాత దీర్ఘకాలం విశ్రాంతి తీసుకున్న నెయ్‌మార్, 34 ఏళ్ల వయసులో తిరిగి ఫిట్‌నెస్ సాధించి జట్టులోకి రావడం ప్రత్యేకంగా నిలిచింది.

## అభిషేక్ పోరెల్‌పై పెళ్లి

# పేరుతో మోసం ఆరోపణలు..

**కోల్‌కతా, జూన్ 25**

ఢిల్లీ క్యాపిటల్స్ బ్యాటర్ అభిషేక్ పోరెల్ చుట్టూ వివాదం చోటుచేసుకుంది. పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేశాడంటూ ఓ యువతి చేసిన ఆరోపణలు ప్రస్తుతం క్రికెట్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. పశ్చిమ బెంగాలలోని హుగ్లీ జిల్లా మొగ్రా పోలీస్ స్టేషన్‌లో బాధితురాలు తన తల్లితో కలిసి వెళ్లి ఫిర్యాదు చేసినట్లు సమాచారం. తనతో గత మూడేళ్లుగా సంబం ధంలో ఉన్న అభిషేక్ పోరెల్, పెళ్లి చేస్తానని నమ్మించి తర్వాత దూరమయ్యాడని ఆమె ఆరోపించింది. అంతేకాక తనపై దాడి చేశాడని కూడా ఫిర్యా దులో పేర్కొన్నట్లు తెలుస్తోం ది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఇక ఈ ఆరోపణలను అభిషేక్ పోరెల్ తీవ్రంగా ఖండించాడు. తన క్రికెట్ కెరీర్‌లో మంచి ఫామ్‌లో ఉన్న సమయంలో కావాలనే తన పేరును వివాదాల్లోకి లాగుతున్నారని ఆయన స్పందించినట్లు సమాచారం. ప్రస్తుతం ఈ వ్యవహారం చట్టపరమైన విచారణ దశలో ఉంది.



# బంగారం ధరలు తగ్గుముఖం..



**హైదరాబాద్, జూన్ 25**

బంగారం కొనుగోలు చేయాలనుకునే వారికి శుభవార్త. దేశీయ మార్కెట్‌లో బంగా రం ధరలు వరుసగా రెండో రోజూ తగ్గుదల నమోదు చేశాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో ధరలు పడిపోవడం, అమెరికా డాలర్ బలపడటం, అలాగే అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లపై కఠిన వైఖరి కొనసాగవచ్చనే అంచనాలు ఈ తగ్గుదలకు కారణంగా భావిస్తున్నారు. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం గురువారం ఉదయం 10 గంటల సమ యానికి హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,40,130 గా నమోదైంది. అలాగే లిలి22 క్యారెట్ల ఆభరణాల బంగారం ధర రూ.1,28,450 గా ఉంది. వెండి ధర కూడా తగ్గుతూ కిలోకు లిలిరూ.2,30,000 వద్ద ట్రేడ్ అవుతోంది. తెలంగాణలోని వరంగల్, నిజామాబాద్, ఖమ్మం వంటి ప్రధాన నగరాల్లో కూడా ఇదే స్థాయిలో ధరలు కొనసాగుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ, విశాఖ పట్నం, గుంటూరు, నెల్లూరు, తిరుపతి నగరాల్లోనూ బంగా రం ధరలు సమానంగా నమోదయ్యాయి. దేశవ్యాప్తంగా చూస్తే చెన్నైలో ధరలు కొంత ఎక్కువగా ఉండగా, ముంబై, కోల్‌కతా, బెంగళూరు వంటి నగరాల్లో కూడా దాదాపు సమాన స్థాయిలోనే బంగారం ట్రేడ్ అవుతోంది. ఇక న్యూఢిల్లీ, జైపూర్ వంటి నగరాల్లో 24 క్యారెట్ల బంగారం ధర స్వల్పంగా ఎక్కువగా ఉంది. మొత్తంగా చూస్తే అంత ర్జాతీయ పరిస్థితుల ప్రభావంతో బంగారం ధరలు తాత్కాలికంగా తగ్గుముఖం పట్టాయని నిపుణులు చెబుతున్నారు. కొనుగోలు చేయాలనుకునే వారికి ఇది అనుకూల సమయమని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# సైబర్ మోసాలకు బ్రేక్.. 5 రోజుల్లో తప్పనిసరి రీఫండ్‌కి ఆర్‌బీఐ ఆదేశాలు



**ముంబై, జూన్ 25**

డిజిటల్ చెల్లింపులు, క్రెడిట్ కార్డు వినియోగం వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో సైబర్ మోసాలను అరికట్టేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) కీలక నిర్ణయం తీసుకుంది. కొత్త మార్గదర్శకాల ప్రకారం, డిజిటల్ మోసం లేదా అనధికారిక లావాదేవీలకు గురైన ఖాతాదారులకు బ్యాంకులు గరిష్టంగా ఐదు పనిదినాల్లోపే రీఫండ్ చేయాల్సి ఉంటుంది. ఈ రీఫండ్‌ను "షాడో రివర్సల్" లేదా "తాత్కాలిక క్రెడిట్" రూపంలో బాధితుడి ఖాతా లేదా క్రెడిట్ కార్డులో వెంటనే జమ చేయాలని ఆర్‌బీఐ స్పష్టం చేసింది. బ్యాంకు విచారణ పూర్తయ్యే వరకు ఖాతాదారులు తమ సొమ్ము కోసం వేచి ఉండాల్సిన అవసరం లేకుండా ఈ విధానం తీసుకొచ్చినట్లు పేర్కొంది. ఇదే కాకుండా, ట్రాన్సాక్షన్ అలర్ట్స్ వ్యవస్థలో కూడా ఆర్‌బీఐ కీలక మార్పులు చేసింది. ఇకపై క్రెడిట్ కార్డు లేదా డిజిటల్ చెల్లింపుల ద్వారా రూ.500 లేదా అంతకంటే ఎక్కువ విలువైన ప్రతి లావాదేవీకి వెంటనే మొబైల్ ఫోన్ మరియు ఈమెయిల్‌కు అలర్ట్ మెసేజ్ రావడం తప్పనిసరి కానుంది. ఈ నూతన నిబంధనలు 2027 జనవరి 1 నుంచి దేశవ్యాప్తంగా అమల్లోకి రానున్నాయి. ఈ మార్పులతో అనధికారిక లావాదేవీలను త్వరగా గుర్తించడం, కార్డులను వెంటనే బ్లాక్ చేయడం సాధ్యమవుతుందని అధికారులు భావిస్తున్నారు. ఆర్థిక నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఈ నిర్ణయం బ్యాంకింగ్ వ్యవస్థపై ప్రజల నమ్మకాన్ని పెంచడమే కాకుండా సైబర్ నేరగాళ్లకు గట్టి అడ్డుకట్ట వేస్తుందని భావిస్తున్నారు.

## కేవలం 6 నిమిషాల్లోనే అమ్ముడైన స్కోడా కోడియాక్ ఆర్‌ఎస్..

# కొత్త రికార్డు




**ముంబై, జూన్ 25**

భారత ఆటోమొబైల్ మార్కెట్‌లో లగ్జరీ కార్లకు ఉన్న క్రేజ్ మరోసారి స్పష్టమైంది. ప్రముఖ చెక్ ఆటోమొబైల్ సంస్థ స్కోడా తన కొత్త ప్రీమియం 7-సీటర్ పెర్ఫార్మెన్స్ ఎస్‌యూవీ కోడియాక్ ఆర్‌ఎస్ కోసం విడుదల చేసిన 50 యూనిట్లు కేవలం ఆరు నిమిషాల్లోనే పూర్తిగా అమ్ముడై కొత్త రికార్డు సృష్టించాయి. ఈ కారుకు సంబంధించిన ధరను ఇంకా అధికారికంగా ప్రకటించకముందే వినియోగదారులు ముందు గా రూ.3 లక్షల టోకెన్ అ మౌంట్ చెల్లించి బుకింగ్ లు చేసుకోవడం మార్కెట్ వర్గాలను ఆశ్చర్యానికి గురిచేసిం ది. గతంలో స్కోడా ఆక్టేవియా ఆర్‌ఎస్ మోడల్‌కు వచ్చిన డిమాండ్‌ను కూడా ఈ కొత్త మోడల్ అధిగమించినట్లు తెలు స్తోంది. సాధారణంగా కుటుంబ అవసరాల కోసం ఉపయో గించే 7-సీటర్ ఎస్‌యూవీ అయినప్పటికీ, ఇందులో స్పోర్ట్స్ కార్ స్థాయి పనితీరు ఉండటమే దీనికి భారీ డిమాండ్ రావడానికి కారణమని నిపుణులు చెబుతు న్నారు. ఈ వాహనం పూర్తిగా విదేశాల్లో తయారై భారత మార్కెట్లోకి దిగుమతి చేయబడిన ప్రీమియం మోడల్. ఈ కారులో 1,984 సీసీ టర్బోచార్జ్ పెట్రోల్ ఇంజన్‌ను అమర్చారు. ఇది 265 బీహెచ్‌పీ శక్తి, 400 ఎన్‌ఎమ్ టార్క్ ఉత్పత్తి చేస్తుంది. కేవలం 6.3 సెకన్లలో 100 కిలోమీటర్ల వేగాన్ని అందుకోవడం దీని ప్రత్యేకత. గరిష్టంగా గంటకు 231 కిలోమీటర్ల వేగంతో ప్రయా ణించగల సామర్థ్యం కలిగి ఉంది. మొదటి విడత స్టాక్ తక్కువ సమయంలోనే అమ్ముడవడంతో, రెండో విడత వాహనాలపై కూడా భారీ డిమాండ్ ఉండే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు.

# ఇంధన ధరల్లో స్థిరత్వం.. వాహనదారులకు ఊరట



**హైదరాబాద్, జూన్ 25**

వాహనదారులకు కొంత ఉపశమనం లభించింది. అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరల్లో హెచ్చుతగ్గులు ఉన్నప్పటికీ దేశీయంగా పెట్రోల్, డీజిల్ ధరల్లో ఈరోజు ఎలాంటి మార్పు లేదు. ప్రభుత్వ చమురు సంస్థలు ప్రతి రోజు ఉదయం ఇంధన ధరలను సవరిస్తూ ఉంటాయి. అంతర్జాతీయ ముడి చము రు ధరలు, డాలర్ మారకం విలువ ఆధా రంగా దేశవ్యాప్తంగా రేట్లు నిర్ణయించబడతా యి. రవాణా ఖర్చులు, స్థానిక పన్నులు కూడా ప్రతి రాష్ట్రంలో ధరల తేడాలకు కారణమ వుతాయి. ప్రస్తుతం తెలంగాణ రాజధాని హైదరా బాద్‌లో లీటర్ పెట్రోల్ ధర రూ.115.69గా ఉండగా, డీజిల్ ధర రూ.103.82గా కొనసాగుతోంది. వరంగల్, ఖమ్మం, నిజామాబాద్ వంటి నగరాల్లో కూడా దాదాపు ఇదే ధరలు అమల్లో ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో పెట్రోల్ ధర రూ.117.25గా ఉండగా, డీజిల్ ధర రూ.105.36గా ఉంది. విశాఖపట్నం, గుంటూరు, తిరుపతి వంటి నగరాల్లో కూడా దాదాపు ఇదే స్థాయి ధరలు కొనసాగుతున్నాయి. ధరల్లో స్థిరత్వం రావడంతో రవాణా రంగం, టాక్సీ, ఆటో యజమానులకు కొంత ఊరట లభించింది. అయితే అంతర్జాతీయ ముడి చమురు ధరల మార్పుల ఆధారంగా భవిష్యత్తులో రేట్లు మారే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. వాహనదారులు ఇంధనం నింపే ముందు తాజా ధరలను తెలుసుకోవడం మంచిదని సూచిస్తున్నారు. ఎస్‌ఎంఎస్ సేవల ద్వారా కూడా సమీప బంక్ ధరలను తెలుసుకునే సౌకర్యం ఉంది.





## ఎఫ్‌డీ వడ్డీ రేట్లు పెంచిన

# బంధన్ బ్యాంక్..

**కోల్‌కతా, జూన్ 25**

బంధన్ బ్యాంక్ తన ఫిక్స్‌డ్ డిపాజిట్ (ఎఫ్‌డీ) వడ్డీ రేట్లను పెంచుతూ డిపాజిట్‌దారులకు శుభవార్త అందించింది. ఎంపిక చేసిన కాలపరిమితి డిపాజిట్లపై వడ్డీ రేట్లను గరిష్టంగా 20 బేసిస్ పాయింట్ల వరకు పెంచుతున్నట్లు బ్యాంక్ ప్రకటించింది. తాజా సవరణల ప్రకారం, రెండు నుంచి మూడు సంవత్సరాల కాలపరిమితి ఉన్న డిపాజిట్లపై సీనియర్ సిటిజన్లకు గరిష్టంగా 7.95 శాతం వార్షిక వడ్డీ లభించనుంది. అదే కాలపరిమితిలో ఇతర ఖాతాదారులకు 7.45 శాతం వడ్డీని బ్యాంక్ అందించనుంది. అలాగే ఐదేళ్లలోపు కాలపరిమితి ఉన్న డిపాజిట్లపై సీనియర్ సిటిజన్లకు 7.75 శాతం, సాధారణ ఖాతాదారులకు 7.25 శాతం వడ్డీని చెల్లించనున్నట్లు బ్యాంక్ తెలిపింది. ఈ నిర్ణయం ద్వారా స్థిర ఆదాయం కోరుకునే పెట్టుబడిదారులకు, ముఖ్యంగా సీనియర్ సిటిజన్లకు మరింత ప్రయోజనం కలగనుందని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు.




## భీమ్ పేమెంట్స్ లావాదేవీలు

# మూడింతలు..

**హైదరాబాద్, జూన్ 25**

ప్రభుత్వ రంగ డిజిటల్ చెల్లింపుల యాప్ భీమ్ పేమెంట్స్ లావాదేవీలు గణనీయంగా పెరిగాయి. జూన్ 2025 నుంచి మే 2026 మధ్య ఈ యాప్ ద్వారా జరిగిన ఆర్థిక లావాదేవీలు మూడింతలు పెరిగినట్లు ఎన్‌పీసీఐ భీమ్ సర్వీసెస్ లిమిటెడ్ వెల్లడించింది. గత ఏడాది జూన్‌లో 79.64 మిలియన్ల లావాదేవీలు నమోదవగా, ఈ ఏడాది మే చివరి నాటికి అవి 244 మిలియన్లకు చేరుకున్నట్లు సంస్థ తెలిపింది. మొత్తం లావాదేవీల విలువ రూ.26,952 కోట్లుగా నమోదైనట్లు ఎన్‌బీఎస్‌ఎల్ ఎండీ, సీఈఓ లలితా నటరాజ్ పేర్కొన్నారు. డిజిటల్ చెల్లింపుల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో భీమ్ యాప్ వినియోగదారుల సంఖ్య కూడా గణనీయంగా పెరుగుతోందని సంస్థ వెల్లడించింది. త్వరలోనే క్రెడిట్ కార్డు, డిజిటల్ రుణాలు, ఇతర ఆర్థిక సేవలను కూడా ప్రారంభించనున్నట్లు తెలిపింది.

amazon now

## నిమిషాల్లో డెలివరీ విస్తరణ..

## అమెజాన్ నౌ సేవలు 300 నగరాలకు

**హైదరాబాద్, జూన్ 25**

ఈ-కామర్స్ రంగంలో అమెజాన్ మరో కీలక అడుగు వేసింది. దేశవ్యాప్తంగా తన 'అమెజాన్ నౌ' నిమిషాల్లో డెలివరీ సేవలను 300 నగరాలకు విస్తరించనున్నట్లు సంస్థ అధికారికంగా ప్రకటించింది. ప్రతి త్రైమాసికంలో ఆర్డర్లు రెట్టింపు అవుతున్న వేగంతో, అమెజాన్ నౌ భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ-కామర్స్ విభాగంగా మారిందని సంస్థ తెలిపింది. అవసరమైన ఉత్పత్తులను కొన్ని నిమిషాల్లోనే వినియోగదారులకు చేరవేయడమే లక్ష్యంగా తమ లాజిస్టిక్స్ నెట్‌వర్క్‌ను విస్తరిస్తున్నట్లు వెల్లడించింది. ప్రస్తుతం అమెజాన్ కిరాణా సరుకులు, పండ్లు, కూరగాయలు, వ్యక్తిగత సంరక్షణ ఉత్పత్తులు, ఫ్యాషన్, బ్యూటీ ఐటమ్స్, గృహోపకరణాలు వంటి వేలాది ఉత్పత్తులను నిమిషాల్లో లేదా గంటల్లో డెలివరీ చేస్తున్నది. అదే రోజు, మరుసటి రోజు డెలివరీ సేవలను కూడా పెద్ద ఎత్తున విస్తరిస్తోంది.




## తెలుగువారి కంపెనీల్లో

# దివీస్ టాప్

**హైదరాబాద్, జూన్ 25**

దేశంలోని అత్యంత విలువైన 500 ప్రైవేట్ కంపెనీల తాజా జాబితాలో తెలుగు కంపెనీలు బలమైన ప్రదర్శన కనబరిచాయి. హురున్ ఇండియా--బర్గండీ ప్రైవేట్ సంయుక్తంగా విడుదల చేసిన 2025 రిపోర్ట్‌లో మొత్తం 39 తెలుగు కంపెనీలు చోటు దక్కించుకున్నాయి. ఈ జాబితాలో దివీస్ లేబొరేటరీస్ రూ.1.72 లక్షల కోట్ల విలువతో మొదటి స్థానంలో నిలిచింది. డాక్టర్ రెడ్డీస్ రూ.1.10 లక్షల కోట్లతో రెండో స్థానాన్ని, మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (వీజుxూ) రూ.83,800 కోట్లతో మూడో స్థానాన్ని సాధించాయి. రిపోర్ట్ ప్రకారం, గత ఐదేళ్లలో తెలుగు కంపెనీల మొత్తం విలువ రూ.12.1 లక్షల కోట్లకు పెరిగింది. ఇది 2021తో పోలిస్తే సుమారు 75 శాతం వృద్ధి. అదే సమయంలో కంపెనీల సంఖ్య 30 నుంచి 39కి పెరిగింది. రంగాల వారీగా చూస్తే హెల్త్‌కేర్ రంగం ఆధిపత్యం కొనసాగిస్తోంది. మొత్తం 16 కంపెనీలు ఈ విభాగానికి చెందినవే. ఏరోస్పేస్, డిఫెన్స్ రంగం నుంచి 5 కంపెనీలు, ఇండస్ట్రియల్ ప్రొడక్ట్స్, ఆటోమొబైల్ రంగాల నుంచి 3 చొప్పున సంస్థలు చోటు దక్కించుకున్నాయి. ఉద్యోగాల పరంగా కూడా ఈ కంపెనీలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. మొత్తం 3.4 లక్షల మంది వీటిలో పనిచేస్తుండగా, మహిళా ఉద్యోగుల్లో డాక్టర్ రెడ్డీస్ అగ్రస్థానంలో ఉంది. దేశవ్యాప్తంగా రిలయన్స్ ఇండస్ట్రీస్ మరోసారి అత్యంత విలువైన కంపెనీగా నిలిచింది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.

SUPRA PACIFIC | FINANCIAL SERVICES LIMITED

## సుప్రా పసిఫిక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ భారీ విస్తరణ

# ప్రణాళిక

**ముంబై, జూన్ 25**

ప్రముఖ ఆర్థిక సేవల సంస్థ సుప్రా పసిఫిక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ దేశవ్యాప్తంగా తమ కార్యకలాపాలను విస్తరించేందుకు భారీ ప్రణాళికలను ప్రకటించింది. రాబోయే మూడే ళ్ల కాలంలో 15 రాష్ట్రాల్లో 500 కొత్త శాఖల ను ఏర్పాటు చేయడంతో పాటు, రూ.2,500 కోట్ల విలువై న నిర్వహణ ఆస్తులను సాధించడమే లక్ష్యంగా ముందుకు సాగుతోంది. ఈ విస్తరణలో భాగంగా ముంబైలోని అంధేరిలో సంస్థ కొత్త కార్పొరేట్ కార్యాలయాన్ని ఘనంగా ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ ఇండస్ట్రీ డెవలప్‌మెంట్ కౌన్సిల్ ఛైర్మన్ మహేష్ థక్కర్, కంపెనీ ముఖ్య కార్యని ర్వాహక అధికారి మనోజ్ రవి పాల్గొన్నారు. ప్రస్తుతం ఈ సంస్థ గుజరాత్, ఢిల్లీ, రాజస్థాన్, ఒడిశా, తెలంగాణ రాష్ట్రాల్లో సేవలు అంది స్తోంది. ఇకపై కేరళ, తమిళనాడు, ఆంధ్రప్ర దేశ్, మహారాష్ట్ర, గోవా వంటి రాష్ట్రాల్లో కూడా తమ సేవలను వేగంగా విస్తరించనున్నట్లు సంస్థ వెల్లడించింది. గత ఆర్థిక సంవత్స రంలో కంపెనీ ఆస్తులు రూ.290 కోట్ల నుంచి రూ.499 కోట్లకు పెరిగి 64.39 శాతం వృద్ధిని నమోదు చేశాయి. ఆర్థిక సమ్మిళి తత్వాన్ని పెంచే లక్ష్యంతో గ్రామీణ ప్రాంతాలు, చిన్న పట్టణాల్లో బంగారు రుణాలు, చిన్న వ్యాపార రుణాలను అందిం చడమే ప్రధాన లక్ష్యమని సంస్థ సీఈఓ తెలిపారు. ఈ విస్తరణ ప్రణాళికలో భాగంగా రాబోయే మూడేళ్లలో ఉద్యోగుల సంఖ్యను 700 నుంచి 2,000కు పైగా పెంచను న్నట్లు కంపెనీ ప్రకటించింది. అలాగే 2026-27 ఆర్థిక సంవత్సరంలో నాన్ కన్వర్టిబుల్ డిబెంచర్ల పబ్లిక్ ఇష్యూ ద్వారా నిధుల సమీకరణకు సిద్ధమవుతున్నట్లు సమాచారం

## స్వేచ్ఛ అంటే బట్టలు కాదు..
## అభిప్రాయానికి విలువ రావాలి:
# సునీత

హైదరాబాద్, జూన్ 25

ప్రముఖ నేపథ్య గాయని సునీత ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో మహిళల స్వేచ్ఛ, వస్త్రధారణ, సినిమా సామాజిక బాధ్యత వంటి అంశాలపై చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. సమాజంలో జరిగే విషయాలనే సినిమాల్లో చూపిస్తున్నామని దర్శక నిర్మాతలు చెప్పే వాదనను ఆమె ప్రశ్నించారు. కమర్షియల్ సినిమా అయినా, ఇతర రకాల సినిమాలు అయినా సమాజం పట్ల కొంత బాధ్యతతో ఉండాలని సునీత అభిప్రాయపడ్డారు. సమాజంలో కనిపించే ప్రతిదాన్ని యథాతథంగా చూపించడం మాత్రమే కళాత్మక స్వేచ్ఛ కాదని, దానికి ఒక దిశా నిర్దేశం, బాధ్యత కూడా ఉండాలని ఆమె సూచించారు. మహిళల స్వేచ్ఛ పేరుతో ఇటీవలి కాలంలో విస్తృతంగా వినిపిస్తున్న "నా శరీరం.. నా ఇష్టం" అనే నినాదంపై కూడా సునీత ప్రాయోగిక కోణంలో స్పందించారు. అమ్మాయిలు తమకు నచ్చిన బట్టలు వేసుకోవడం వారి ఇష్టమే అయినప్పటికీ, దానిని సమాజంలో పూర్తిస్థాయి స్వేచ్ఛగా నిర్వచించడం సరైన కోణం కాదని ఆమె అన్నారు. ఎవరి ఇష్టం వారిదే అయినా, చుట్టూ ఉన్న పరిస్థితులు ఎంతవరకు సురక్షితంగా ఉన్నాయో కూడా ఆలోచించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కేవలం బట్టలు, అలవాట్లు లేదా బయటి ప్రవర్తనతో సమానత్వాన్ని కొలవడం తగదని, నిజమైన సమానత్వం అంటే ఒక మహిళ తన అభిప్రాయం చెప్పినప్పుడు దానికి సమాజం, కుటుంబం, ముఖ్యంగా పురుషులు ఎంత గౌరవం ఇస్తున్నారన్నదే అసలు ప్రశ్న అని సునీత అభిప్రాయపడ్డారు. సినిమాల్లో మహిళా పాత్రల చిత్రీకరణ, మహిళల వ్యక్తిగత నిర్ణయాల గురించి కూడా సునీత పరోక్షంగా ప్రస్తావించారు. అవును అనాలా, వద్దనాలా అనేది పూర్తిగా వ్యక్తిగత నిర్ణయమని, ఎవరిపైనా బలవంతం ఉండకూడదని ఆమె స్పష్టం చేశారు. ఈ చర్చ కేవలం సినిమా రంగానికి మాత్రమే పరిమితం కాదని, సమాజంలో ఉన్న ప్రతి అమ్మాయి, ప్రతి మహిళ ఎదుర్కొనే వాస్తవ పరిస్థితుల గురించే తాను మాట్లాడుతున్నానని పేర్కొన్నారు. మహిళల స్వేచ్ఛ అనేది బాహ్య ప్రదర్శనలో కాకుండా, వారి మాటకు విలువ రావడంలో, వారి నిర్ణయాలను గౌరవించడంలో ఉండాలని సునీత చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం విస్తృత చర్చకు దారితీశాయి.





## తెలుగు, తమిళ సినిమాల్లో దూసుకెళ్తున్న
# యువ నటి అనైరా గుప్తా

హైదరాబాద్, జూన్ 25

తెలుగు, తమిళ చిత్రసీమల్లో తన అందం, అభినయంతో ఆకట్టుకుంటున్న యువ నటి అనైరా గుప్తా దక్షిణాది సినిమా పరిశ్రమలో వేగంగా గుర్తింపు సంపాదిస్తోంది. తొలి అవకాశాలను సమర్థంగా ఉపయోగించుకుంటూ వరుస ప్రాజెక్టులతో బిజీగా మారిన ఆమె, ప్రస్తుతం పలు ఆసక్తికరమైన సినిమాల్లో నటిస్తోంది. 2018లో విడుదలైన 'హుషారు' చిత్రంలో సహాయ పాత్రతో సినీ రంగ ప్రవేశం చేసిన అనైరా గుప్తా, తన స్క్రీన్ ప్రజెన్స్‌తో ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. అనం తరం విజయ్ నటించిన 'సర్కార్' చిత్రంలోని ప్రముఖ పాట 'సిమ్టాంగారన్'లో కనిపించి మరింత గుర్తింపు తెచ్చుకుంది. ఆ తర్వాత విటైక్కారన్, అన్వేషిలివంటి సినిమాల్లో నటిస్తూ తన నటనకు మంచి ప్రశంసలు అందుకుంది. గ్లామర్‌తో పాటు సహజమైన అభి.నయంతో విభిన్న పాత్రల్లో తనదైన ముద్ర వేస్తోంది. ప్రస్తుతం అనైరా గుప్తా నటిస్తున్న ప్రాజెక్టుల్లో తమిళ చిత్రం 'కొంబుసీవి' ఒకటి. ఈ చిత్రానికి పొన్రామ్ దర్శకత్వం వహి స్తున్నారు. అలాగే తెలుగు సినిమా 'పురుషహ'లో "దేవనాయకి" పేరుతో రూపొం దుతున్న ప్రత్యేక గీతంలో కూడా ఆమె కనిపించనుంది. వరుస అవకాశాలతో దక్షిణాది చిత్రసీమలో తన స్థానం మరింత బలపడుతుందని సినీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. మొత్తానికి, తెలుగు-తమిళ ఇండ స్ట్రీల్లో కొత్త తరం నటీమణుల్లో అనైరా గుప్తా పేరు వేగంగావినిపిస్తూ, భవిష్యత్తులో మరిన్ని కీలక పాత్రల తో మరింత గుర్తిం పుసాధించే దిశగా ముందుకు సాగుతోంది.



## బాక్సాఫీస్‌లో జోరు కొనసాగిస్తున్న
# మీనాక్షి చౌదరి..

హైదరాబాద్, జూన్ 25

ప్రస్తుతం తెలుగు చిత్రసీమలో అత్యంత డిమాండ్ ఉన్న హీరోయిన్లలో మీనాక్షి చౌదరి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఇటీవల ఆమె నటించిన సినిమాలన్నీ వరుసగా విజయం సాధిస్తూ బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు రాబడుతున్నాయి. దీంతో టాలీవుడ్‌లో ఆమె క్రేజ్ మరింత పెరిగింది. 2024లో విడుదలైన 'లక్కీ భాస్కర్' సినిమా వంద కోట్లకు పైగా వసూళు సాధించి మంచి విజయాన్ని నమోదు చేసింది. అనంతరం వెంకటేష్‌తో కలిసి నటించిన 'సంక్రాం తికి వస్తున్నాం' చిత్రం ఏకంగా రూ.350 కోట్లకు పైగా కలెక్షన్లు రాబట్టి సంచలనం సృష్టించింది. ఈ విజయాలతో మీనాక్షి కెరీర్‌లో ఇది ఇప్పటి వరకు అత్యంత పెద్ద హిట్‌గా నిలిచింది. తాజాగా ఈ ఏడాది సంక్రాంతి సీజన్‌లో విడుదలైన 'అనగనగా ఒక రాజు' చిత్రం కూడా రూ.100 కోట్లకు పైగా వసూళ్లు సాధించి మరో విజయాన్ని ఆమె ఖాతాలో వేసింది. వరుస విజయాలతో మీనాక్షి చౌదరి టాలీ వుడ్‌లో బ్యాంకబుల్ హీరోయిన్‌గా మారిపోయిందని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. ఇక ప్రస్తుతం ఆమె అక్కినేని నాగార్జునతో కలిసి నటిస్తున్న కొత్త చిత్రం 'వృషకర్మ' షూటింగ్‌లో బిజీగా ఉంది. హారర్ థ్రిల్లర్ జానర్‌లో రూపొందుతున్న ఈ సినిమాను 'విరూపాక్ష' ఫేమ్ కార్తీక్ దండు దర్శకత్వం వహిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్‌పై కూడా మంచి అంచనాలు నెలకొన్నాయి. షూటింగ్ మధ్యలో మీనాక్షి ఇటీవల నేపాల్ వెకేషన్‌కు వెళ్లి అక్కడి ప్రకృతి అందాలను ఆస్వాదించింది. ఆ క్షణాలను ఫోటోల రూపంలో సోషల్ మీడియాలో పంచుకోవడంతో అవి ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి. వరుస విజయాలు, క్రేజీ ప్రాజెక్టులతో మీనాక్షి చౌదరి టాలీ వుడ్‌లో తన స్థానాన్ని మరింత బలపరుచుకుంటోంది.

## 'మా ఇంటి బంగారం'కు ఆరు రోజుల్లో
# రూ.55.71 కోట్ల వసూళ్లు

హైదరాబాద్, జూన్ 25

స్టార్ హీరోయిన్ సమంత ప్రధాన పాత్రలో తెరకెక్కిన 'మా ఇంటి బంగారం' చిత్రం బాక్సాఫీస్ వద్ద దూసుకెళ్తోంది. విడుదలైన తొలి వారంలోనే ఈ సినిమా అద్భుతమైన వసూళ్లు నమోదు చేస్తూ సమంత కెరీర్‌లోనే అత్యుత్తమ ఓపెనింగ్స్ సాధించిన చిత్రాల్లో ఒకటిగా నిలిచింది. యాక్షన్, ఫ్యామిలీ ఎమోషన్స్, థ్రిల్లింగ్ అంశాల మేళవింపుతో రూపొందిన ఈ సినిమా ప్రేక్షకులను ఆకట్టుకుంటూ కలెక్షన్ల వర్షం కురిపిస్తోంది. ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం, ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా ఆరు రోజుల్లో రూ.55.71 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించింది. దేశీయంగా రూ.33.20 కోట్ల నెట్ కలెక్షన్లు నమోదు చేయగా, ఇండియా గ్రాస్ వసూళ్లు రూ.38.36 కోట్లకు చేరుకున్నాయి. విడుదలైన ఆరో రోజున కూడా సినిమా మంచి వసూళ్లు సాధించడంతో బాక్సాఫీస్ వద్ద ఈ చిత్ర జోరు కొనసాగుతోంది. విదేశీ మార్కెట్లలోనూ సినిమాకు విశేష ఆదరణ లభిస్తోంది. ఇప్పటి వరకు ఓవర్సీస్‌లో ఈ చిత్రం రూ.17.35 కోట్ల గ్రాస్‌వసూళ్లు సాధించినట్లు ట్రేడ్ రిపోర్టులు సూచిస్తున్నాయి. ఆరో రోజున ఒక్క రోజులోనే విదేశీ మార్కెట్ల నుంచి రూ.కోటికి పైగా వసూళ్లు రావడం గమనార్హం. ముఖ్యంగా అమెరికా, ఆస్ట్రేలియా, యూకే మార్కెట్లలో సినిమాకు మంచి స్పందన లభిస్తున్నట్లు తెలుస్తోంది.







## ప్రియదర్శి 'ఇడుపు కాయితం'
# ప్రారంభం

హైదరాబాద్, జూన్ 24

వైవిధ్యమైన కథలను ఎంచుకుంటూ టాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటుడు ప్రియదర్శి ప్రధాన పాత్రలో, తెలంగాణ జానపద గీతాలతో విశేష ఆదరణ పొందిన నాట్య కళాకారిణి నాగదుర్గ కథానాయికగా ఓ సరికొత్త చిత్రం ప్రారంభమైంది. ఈ చిత్రానికి 'ఇడుపు కాయితం' అనే ఆసక్తికరమైన శీర్షికను ఖరారు చేశారు. తెలంగాణ వాడుక భాషలో 'ఇడుపు కాయితం' అంటే విడాకులు అనే అర్థం వస్తుంది. నేడు ఘనంగా నిర్వహించిన పూజా కార్యక్రమాలతో సినిమా లాంఛనంగా ప్రారంభమైంది. ఈ వేడుకకు ప్రముఖ దర్శకుడు లోకేష్ కనగరాజ్ ముఖ్య అతిథిగా హాజరై, సినిమా టైటిల్‌తో పాటు ఫస్ట్ లుక్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. తెలుగు చిత్రసీమలో విజయవంతమైన చిత్రాలకు గుర్తింపుగా నిలిచిన సుకుమార్ రైటింగ్స్, బన్నీ వాస్ వర్క్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. సుకుమార్ సమర్పణలో, బన్నీ వాస్ నిర్మాణంలో రూపొందుతున్న ఈ ప్రాజెక్టుపై ప్రారంభ దశలోనే సినీ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. ఈ చిత్రానికి వంశీ రెడ్డి దొండపాటి దర్శకత్వం వహిస్తుండగా, సురేష్ బొబ్బిలి సంగీతాన్ని అందిస్తున్నారు. "మన మూలాల సువాసన.. ప్రతి ఇంటి కథ" అనే భావంతో తెరకెక్కుతున్న ఈ చిత్రం తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో సాగే కుటుంబ కథగా రూపుదిద్దుకోనుంది. భార్యాభర్తల అనుబంధం, కుటుంబ బంధాలు, భావోద్వేగాల కలయికగా అచ్చమైన పల్లెటూరి జీవనశైలిని ప్రతిబింబించేలా ఈ సినిమా రూపొందనుంది. తెలంగాణ జానపద పాటలు, ప్రైవేట్ ఆల్బమ్‌ల ద్వారా తన నాట్యాభినయంతో మంచి గుర్తింపు తెచ్చుకున్న నాగదుర్గ ఈ సినిమాతో కథానాయికగా మరింత గుర్తింపు పొందాలని ఆశిస్తోంది. పూజా కార్యక్రమాలతో ప్రారంభమైన ఈ చిత్రం వచ్చే నెల నుంచి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించనుంది.

"This newspaper/periodical is published by KALIDINDI SUMALATHA from 1-7-750/1-3, F 103, SRUTHI SADAN APTS ST PIOUS SCHOOL ROAD, RAMNAGAR, HYDERABAD, TELANGANA - 500020. on behalf of **RS USAR PUBLICATIONS**, edited by RAGHURAMA RAJU KALIDINDI and printed by **KALIDINDI SUMALATHA** at **KING DIGITAL OFFSET PRINTERS**, 1-7-750/1-3, F 103, SRUTHI SADAN APTS ST PIOUS SCHOOL ROAD, RAMNAGAR, HYDERABAD, TELANGANA – 500020. **PRGI NO: TGTEL/26/A2948,** Email: rsusarp@myyahoo.com, 9849350555, 9515121467